# కర్నూలు | నంద్యాల వార్త

21 ఆగస్టు , 2024 బుధవారం పేజీలు 4


## రాష్ట్రాన్ని అభివృద్ధిలో.. ముందుకు తీసుకెళతాం

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**- తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పారిశ్రామికరంగంలో ముందుకు తీసుకెళ్లెందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత ్వంలో ఆహర్నిశలు కష్టపడతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం తిరుమల వెంకటేశ్వరస్వామిని ఆయన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎనో ్న ఇబ్బందుల్లో ఉందని కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అడిగిన నిధులు, ఇతర సహకారం మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని శ్రీవారిని కోరినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబును కలిసేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఇక కర్నూలులో హైకోర్టు బెంచి తీసుకొస్తామన్న హామీ నెరవేరుస్తామని తెలిపారు. కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.



## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా లోన్ మేళాలను ఏర్పాటు చేయండి

**- జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగష్టు 20, ప్రభాతవార్త:** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా లోన్ మేళాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డిఐఈపిసి) సమావేశాన్ని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా నిర్వహించారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు ఏవిధంగా అయితే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామో, అదే తరహాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా ఎంఎస్ఎంఈలకు సంబంధించిన లోన్ మేళాలు ఏర్పాటు చేయాలని ఎల్డిఎంను కలెక్టరు అదేశించారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారికి అవగాహన కల్పించేవిధంగా ఎస్ఓపి (స్టాండర్డ్ అపరేషనల్ ప్రొసీజర్)ని తయారు చేయాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరును కలెక్టరు అదేశించారు. వలసలు నివారించేందుకు పశ్చిమ ప్రాంతాల్లో క్లస్టర్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు. ఎంఎస్ఎంఈ కొరకు ధరఖాస్తు చేసుకున్న వారి ధరఖాస్తులను నిర్ధేశిత గడువులోపు పరిష్కరించే విధంగా బ్యాంకు అధికారులకి అదేశాలు జారీచేయాలని ఎల్‌డిఎంను కలెక్టరు అదేశించారు. ఎస్సీ, ఎస్టీ చాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కొరకు ప్రత్యేక ఎమ్ఎస్ఎమ్ఈ పార్కును ఏర్పాటు చేయాలని అర్బన్ డెవలప్‌మెంట్ చార్జెస్ (ల్యాండ్ కన్వర్షన్ రెవిన్యూ)లో ఎస్సీ,ఎస్టీ ఎంటర్రె ప్న్యూర్లకు వందశాతం...

2లో

## శ్రీమఠంలో ఘనంగా.. పూర్వారాధన వేడుకలు..!

- సింహవాహనంపై ఊరేగిన ప్రహ్లాదరాయలు
- పట్టువస్త్రాలు సమర్పించిన శ్రీరంగం అధికారులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు







**మంత్రాలయం, ఆగష్టు 20, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో 353వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబు దేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత ్సవాలలో మూడవరోజు పూర్వారాధన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీరాఘవేంద్రస్వామి మూలబృందావనానికి పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునుండే సుప్ర భాతసేవ, నిర్మల విసర్జనసేవ, ఉత్స వరాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పల్లకిసేవ, మూల రాములపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రవచన మంటపంలో బెంగళూరుకు చెందిన విద్వాన్ విజయీ ంద్రాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం స్వామివారిని శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తులమధ్య చెక్క, వెండి, స్వర్ణ, సింహ వాహనంపై ఉంచి ఊరేగించారు. మంగళ హారతిఇచ్చి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడులోని శ్రీరంగం క్షేత్రంనుండి అధికారులు పట్టువస్త్రాలు సమర్పించారు. పీఠాధిపతి వీటికి ప్రత్యేక పూజలు నిర్వహించి బృందావనానికి అలంకరించారు. శ్రీ ర ంగ ం క్షేత్రం అధికారులను పీఠాధిపతి ఆశీర్వదించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. యెనైటెడ్ స్టేట్ ్స ఆఫ్ అమెరికాకు చెవిద్వాన్ రిత్విక్ చేసిన తబళవాద్య సంగీతం భక్తులను విశేషంగా అలరించింది. అదేవిధంగా మైసూరు పట్టణానికి చెందిన అంభ్రూని గురుకుల వారు చేసినదాసవాణి సాహిత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాస రావు, వెంకటేష్‌జోషి జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారాపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడులో కూలిన మట్టిమిద్దె

**- ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు**



**వెలుగోడు, ఆగష్టు 20, ప్రభాతవార్త:** వెలుగోడులో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టిమిద్దె కూలి ఒకరు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. వెలుగోడు పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో మట్టిమిద్దెలో నివాసం ఉంటున్న హనుమన్న కుటుంబం సోమవారం అర్ధరాత్రి నిద్రిస్తుండగా భారీ వర్షానికి మట్టిమిద్దె ఒక్కసారిగా కుప్పకూలింది. కాగ కుమ్మరి మద్దమ్మ (50) మట్టిమిద్దె కూలి అక్కడికక్కడే మృతిచెం దారు. మృతురాలి భర్త హనుమన్న తలకు, నడుముకు గాయాలు కాగ, కుమారుడు రామాంజనేయులుకు రెండు కళ్ళకు గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మండలంలో కుండపోత వర్షం

**- 45.08 మి.మి. వర్షపాతం నమోదు**

**- ఉప్పొంగిన వాగులు, వంకలు**

**పాములపాడు, ఆగష్టు 20, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలో సోమవారం అర్ధరా త్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కుండపోత వర్షం కురిసింది. గత 20 రోజుల నుండి పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఒక్కసారిగా కుండపోత వర్షం కురియడంతో వాతావరణం కాస్త చల్లబడింది. మండలంలో 45.8 మి.మి.వర్షపాతం నమోదు అయింది. వాగులు, వంకలు ఉపొ ్పంగి ప్రవహించాయి. వేంపెంటలో గుండల వాగు, జూటూరులో ఊట వాగు, ఇస్కాల భవనాశి, చెలిమిల్ల శుద్దవాగు, బానుముక్కల ఈదలవాగు, బానకచర్ల సమీపంలోని వంకలు ఉధృతంగా ప్రవహించాయి. బానక చర్ల గ్రామంలో పసుపు, వేంపెంటలో మొక ్కజొన్న పంటల్లోకి భారీగా వర్షపునీరు వచ్చి చేరింది. దీంతో రైతులు అందోళన చెందుతున్నారు. మండలంలో 4 సె.మి.పైగా వర్షపాతం నమోదు కావడంతో రైతన్నలు ఊపిరిపీల్చుకున్నారు.



## సోషియల్ మీడియా కార్యకర్తలకు.. మంత్రి ఫరూక్ అవార్డు



**నంద్యాల, ఆగష్టు 20, ప్రభాతవార్తప్రతినిధి** తెలుగు దేశం పార్టీ కార్యక్రమాలను మన టిడిపి యాప్‌ద్వారా విస్తృతంగా ప్రజలోతీసుకెల్లి గెలుపుకు దోహదము చేసిన టిడిపి సోషియల్ మీడియా కార్యకర్తలకు మంత్రి ఫరూక్ అవార్డుల పంట కురిపించడముతో పాటు వారికి శుబాకాంలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ అఫాషల్ఓ యాప్ మన టిడిపి యాప్ విస్తృతంగా వినియోగించి తెలుగు దేశం పార్టీ సమాయారాన్ని కార్యక్రమాలను ప్రజలకు చేరవేడములో ముఖ్యపాత్ర పోషించి మన టిడిపి యాప్ 100000 కుపైగా పాయింట్లు సాదించిన నంద్యాల నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ సోషియల్ మీడియా కార్యకర్తలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి, నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యాశాఖ, మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ అందించయిన ప్రసంశా పత్రాలను మంగలవారము న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ వారికి అందించారు. ఈతసందర్భమబుగా మంత్రి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార ్యక్రమాలను ప్రజలోకి బలంగా తీసుకెళ్లడము సోషియల్ మీడియా చాలా ముఖ్యపాత్ర పోషించిందని చెప్పానరు. అందుకు కార్యకర్తలకు శుబాకాంక్షలు తెలిపారు. ఈప్రసంవా పత్రాలు అందుకున్న ప్రతి వ్యక్తి పార్టీలో తగిని గుర్తింపు ఉంటుందని చెప్పారు. వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. ప్రసంశా పత్రాలు అందుకున్న వారిలో నంద్యాల నియోజక వర్గంకె తెలుగు దేశం పార్టీ ఐటిడిపి అద్యక్షులుషేక్ బాబా ఫకృద్దీన్, నంద్యాల 14వ వార్డు టిడిపి నాయ కులు సూలం శ్రీనివాసులు, (బుజ్జి), 39వవార్డు టిడిపి నాయకులు యన్ యండి రఫీ, నందమూరి నగరు టిడిపి నాయకులు మరాఠా సూరి, అయ్యలూరు గ్రామ టిడిపి నాయకులు ఫరూక్, పోలూరు గ్రామ టిడిపి నాయకులు అరాఫత్, 7వ వార్డు టిడిపి నాయకులు జబివుల్లా, యాల్లూరు టిడిపి నాయకులు లింగేశ్వరరెడ్డి తదితరులు ప్రసంశ పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో లాయరు తులవిరెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పొంగిన వేదావతి..

**- కర్ణాటక ప్రాంతానికి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**హొళగుంద, ఆగష్టు 20, ప్రభాతవార్త** వేదావతి నదికి భారీగా వరదనీరు రావడంతో హొళగుంద మండలం మార్లమడికి గ్రామ సమీపంలో ఉన్న వేదావతి నది ఉప్పొంగింది. దీంతో కర్ణాటక ప్రాంతానికి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండుమూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వేదావతి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. వివిధ పనుల నిమిత్తం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, శిరుగుప్ప తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## హాలహర్విలో.. భారీ వర్షం..!

- పొంగి పొర్లిన వంకలు, వాగులు...
- నీట మునిగిన పంట పొలాలు
- ఆందోళన చెందుతున్న రైతులు



**హాలహర్వి, ఆగష్టు20, ప్రభాతవార్త;** మండలంలోని చింతకుంట, గూళ్యం, బాపురం, క్కొరచేడు తదితర గ్రామాల్లో సోమవారం రాత్రి భారీ వర ్ష కురిసింది. భారీ వర్షాలకు ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులుకోతకు గురయ్యాయి. హాలహర్వి నుంచి చింతకుంట మీదుగా బళ్లారికి వెళ్లే జాతీయ రహదారిపై ఉన్న తాత్కాలిక వంతెన కోతకు గురయ్యింది. దంతో చింతకుంట నుంచి బళ్లారికి రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే గూళ్యం నుంచి సిద్ధాపురం కత్రవంకకు భారీగా వరదనీరు రావడంతో ఆ గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. గూళ్యం సమీపంలో ఉండే వేదావతి నదికి భారీగా వరదనీరు రావడంతో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే హాలహర్వి, నిటవ్రట్టి గ్రామాల సమీపంలో ఉండే పెద్ద వంకకు భారీగా వరదనీరు రావడంతో వరదనీరు ఇళ్లలోకి వచ్చాయి. దీంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలకు మండలంలోని బాపురం, చింతకుంట, గూళ్యం తదితర వాగులు, వంకలు పొంగి పొర్లడంతో పత్తి, మిరప, వరి తదితర పంటలు నీట మునిగాయి. పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్లను, పంట పొలాలను తహసీల్దార్‌నజీమాభాను, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి పరిశీలించారు. భారీ వర్షాలకు మండలంలో దాదాపు 2 వేల హెక్టార్లలో పంటలు నీట మునిగాయని వ్యవసాయ అదికారులు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు పరిహారం అందేలా కృషి చేస్తామని చెప్పారు.






## భారీ వర్షానికి నీట మునిగిన పంటలు

- పత్తి,మిరప,వరి పంటలకు నష్టం
- మంత్రాలయం,కౌతాళం మండలాల్లో మునిగిన పంటలు
- పంటనష్టం అంచనా వేసిన అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

**మంత్రాలయం, కోసిగి, ఆగష్టు 20, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో సోమవారం రాత్రి భారీవర ్షం కురిసింది. నియోజకవర్గంలోని మంత్రాలయం, కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు మండలాల్లో ఈ భారీవర ్షం కురిసింది. ముఖ్యంగా మంత్రాలయం మండలంలో 189.8, కౌతాళం 66.4, కోసిగి 96.2, పెద్దకడబూరు55.6 వర ్షపాతం నమోదైనట్లు అధికారులు గుర్తించారు. అత్యధికంగా మంత్రాలయం మండలంలో పంటలు నష్టపోయాయి. రెండు మండలాల్లో పత్తి, మిరప, వరి పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మంత్రాలయం మండలంలోని మాధవరం, రాంపురం, ఖగ్గల్లు, కాచాపురం, నారాయణపురం, రచ్చుమర్రి, సుంకేశ్వరి, వగరూరు, మంత్రాలయం, చెట్నహళ్ళి గ్రామాల్లో 1732 మంది రైతులకు సంబంధించి 1265 హెక్టార్లలో నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. కౌతాళం మండలంలోని రౌడూరు, హాల్వి, ఉప్పరహాలు, కుంటనహాలు, బాపురం, లింగాలదిన్నె గ్రామల్లో పత్తి 1350 ఎకరములు, మిరప 200 ఎకరములు పంటనష్టం వాటిల్లినట్లు ఏఓ శేషాద్రి తెలియజేశారు. కోసిగి మండలంలో 40 ఎకరముల పంట నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. పంటనష్ట పోయిన రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. వస్తే అతివృష్టి లేకపోతే అనావృష్టితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంటనష్ట పోయిన రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



## శ్రీనిధి రుణాల వసూళ్లలో గోల్‌మాల్

**: విఓఎలు చేతివాటం-లక్షల్లో స్వాహా**

**జూపాడుబంగ్లా, ఆగష్టు 20, ప్రభాతవార్త** జూపాడుబంగ్లా మడలంలో శ్రీనిధి రుణాల వసూళ్లలో విఓఎలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 1028 పొదుపు గ్రూపులున్నాయి. వీటి నిర్వాహణ కోసం 33 గ్రామైక్య సంఘాలున్నాయి. ఒక్కొక్క సంఘానికి ఒక విఓఎను చొపున నియమించారు. ఈ మొత్తం గ్రూపులకు చెందిన మహిళలు రూ. 22,37,48,228 లు శ్రీనిధి రుణాలు తీసుకున్నారు. ఈ రుణాల వసూళ్లలో విఓఎలు చేతివాటం ప్రదర్శించి నిధులు స్వాహా చేస్తూన్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. తరిగోపుల గ్రామంలోని 15 గ్రామైక్య సంఘాల మహిళలకు 2020-2024 సంవత్సరాలకు గాను 54 మంది పొదుపు మహిళలకు రూ.25,20,340లు రుణాలు మంజూరు చేశారు. ఇందులో వారు శ్రీనిధి బ్యాంకుకు రూ.17,40,000 లు తిరిగి చెల్లించారు. అయితే విఓఎ రామ్మూర్తి మహిళల నుండి కంతుల వారిగా కట్టించుకున్న మొత్తం సొమ్ముల్లో కొంత బ్యాంకుకు చెల్లించి మరికొంత సొమ్ము స్వాహా చేస్తూ వచ్చారు. పొదుపు మహిళలు తీసుకున్న రుణాల్లో తక్కువ చెల్లిస్తున్నట్లు గుర్తించిన అధికారులు విచారణ చేపట్టారు. 54 మంది మహిళలు తీసుకున్న రుణం మొత్తంలో ఇంకా రూ.2,09,829లు బ్యాంకుకు చెల్లించాల్సి వుందని విచారణలో తేలింది. విఓఎ రామ్మూర్తి రూ 5,70,171 లు మహిళల నుండి వసూలు చేసుకుని బ్యాంకుకు చెల్లించకుండా స్వాహా చేసినట్లు అప్పట్లో శ్రీనిధి మేనేజర్ శ్రీనివాసులు నిఘు తేల్చిన విషయం తెలిసిందే. దీంతో రామ్మూర్తిని విఓఎ విధులు నుండి తొలగించారు. స్వాహా చేసిన సొమ్ము మొత్తం తిరిగి చెల్లించాలని, లేని పక్షంలో రామ్మూర్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని మేనేజర్ హెచ్చరించారు. ఈ సంఘటన మరవక ముందే జూపాడుబంగ్లాలో అరుణోదయ గ్రామైక్య విఓఎ జ్యోతి రుణాల వసూళ్లలో చేతివాటం ప్రదర్శించిన విషయం దావణంలా వ్యాపించడంతో మంగళవారం వైకేపి కార్యాయలం వద్ద పొదుపు సంఘాల మహిళలు గగ్గోలు పెట్టారు. జూపాడుంబగ్లాలో అరుణోదయ, కీర్తి, కాశనగర్, చామంతి గ్రామైఖ్య సంఘాలున్నాయి. వీటి పరిధిలో 155 పొదుపు సంఘాలు ఉన్నాయి. శ్రీనిధి రుణాల వసూళ్లలో గోమాల్‌కు పాల్పడిన విఓఎ జ్యోతిపై విచారణ చేయాలని పొదుపు మహిళలు ఎసి దేగలయ్య, ఎపిఎం అంబమ్మ, శ్రీనిదిజ మేనేజర్ శ్రీనివాసులు సమక్ష్యంలో మొరపెట్టుకున్నారు. ఒక దశలో విఓఎ జ్యోతి పొదుపు మహిళలతో వాగ్వివాదానికి దిగారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీనిదిజ రుణాల వసూళ్లలో విఓఎలు అవినీతికి పాల్పడ్డారని జ్యోతి ఆరోపించడం కొస మెరుపు. అధికారుల సమక్ష్యంలో మహిళలతో వాగ్వివాదానికి దిగిన విఓఎ జ్యోతిని వారించకపోవడంపై పలు అనుమాలనాలు వ్యక్తం చేస్తున్నారు. శ్రీనిది రుణాల వసూళ్లలో జరిగిన అవినీతిలో పై ముగ్గురు అధికారులు విఓఎతో కుమ్మక్కైయారని బహిరంగంగా మహిళలు ఆరోపించారు. ఏదిఏమైనప్పటి స్థానిక మదినా జిరాక్సు కేంద్రం వద్ద సమావేశమైన పొదుపు మహిళల సమక్ష్యంలో అధికారులు నామమాత్రంగా విచారణ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేసేందుకు ఐదు రోజులు గడువు కోరడంతో తాత్కాలికంగా విచారణకు బ్రేక్ పడింది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామైక్య సంఘాలలో శ్రీనిధి నిధులపై సమగ్ర విచారణ చేపడితే విఓఎల అవినీతి బాగోతం బయట పడే అవకాశాలున్నాయి.



## కడుమూరులో చౌకదుకాణం తనిఖీ చేసిన జేసీ



**మిడుతూరు, ఆగష్టు20, ప్రభాతవార్త;** మండలంలోని కడుమూరు గ్రామంలోని చౌకదుకాణానికి చెందిన బియ్యం, చక్కెర బస్తాలను జేసీ విష్ణుచరణ్ మంగళవారం పరిశీలించారు. గత నెల రోజుల క్రితం పడిన వర్షాలకు చౌక దుకాణాలకు చెందిన బియ్యం, చక్కెర, కొన్ని బస్తాలు నీట మునిగాయి. దీంతో రెవెన్యూ అధికారులు మూడు, నాలుగు చౌక దుకాణాలను పరిశీలించి వర్షానికి తడిచిన బస్తాల వివరాలను పై అధికారులకు నివేదిక అందించారు. దీంతో జేసీ చౌక దుకాణాలను పరిశీలించి బస్తాల నిల్వ సంచుల గురించి అధికారులను ప్రశ్నించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదికారుల నివేదిక ప్రకారం ఇక్కడ నిల్వ ఉన్న బస్తాల సంఖ్యలో పొంతన కుదరడంలేదని, దీనిపై పూర్తిగా విచారించి నివేదిక తయారు చేయాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని జేసీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీ షానవాజ్, వీఆర్వో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మెజార్టీ షెడ్యూల్ కూలాలు సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాయి..!

- వర్గీకరణ వల్ల రెండుగా విడిపోయి నష్టపోతాం
- వర్గీకరణకు వ్యతిరేకంగా మహార్యాలీ చేపట్టిన మాలమహానాడు నాయకులు

**ఆదోని అర్బన్,ఆగస్టు 20,ప్రభాతవార్త**

మెజార్టీ షెడ్యూల్ కూలాలు సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాయని, ఎస్సి వర్గీకరణ వల్ల రెండుగా విడిపోయి నష్టపోతామని మాలమహానాడు నాయకులు జైభీమ్ సాయిరాం ,మహానంది, కుమారస్వామి,చంద్రమోహన్‌లు అన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఏబిసిడి వర్గీకరణ ఆయా రాష్ట్రాల ప్రజల జనాభా దామాషా ప్రకారం క్రిమిలేయర్ పద్ధతిలో వర్గీకరణ చేసుకోవచ్చని ఆగస్టు 1వ తేదీన ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఆదోని పట్టణంలో మాలమహానాడు నాయకులు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సర్కిల్ నుండి వేలాది మందితో ర్యాలీగా బయలుదేరి భీమాస్ సర్కిల్ దగ్గర మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం మాలమహానాడు నాయకులు కల్లుపోతుల రంగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం



గా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మెజార్టీ షెడ్యూల్ కులాలు వ్యతిరేకిస్తున్నాయని ఒక వర్గం మాత్రమే మనువాద పార్టీతో చేతులు కలిపి ఎస్సి వర్గీకరణ కావాలని అగ్రకుల నాయకుల ఆద్వర్యంలో మందకృష్ణ మాదిగ పట్టుపట్టడంతో స్పందించిన ప్రధానమంత్రి సుప్రీం కోర్టును తన గుప్పెట్లో పెట్టుకుని తనకు అనుకూలంగా చెప్పే విధంగా న్యాయమూర్తులను మ్యానేజ్ చేస్తూ 6మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తులచే వర్గీకరణ తీర్పు చెప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రాజ్యాంగంలో లేని క్రిమిలేర్ పద్ధతిని అనుసరించి వర్గీకరణ చేసుకోవాలని సుప్రీం కోర్టు న్యాయవాది చంద్రచూడ్ రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడంతో చాలామంది వ్యతిరేకిస్తున్నా రన్నారు. మందకృష్ణ మాదిగ కేవలం రాజకీయ లబ్ది కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతని చేత వర్గీకరణ ఉద్యమం చేయించారన్నారు. ఎస్సి,ఎస్టి 59ఉప కులాలు కలిసి ఉంటేనే మేలు జరుగుతుందని వర్గీకరణ వల్ల ఒకటిగా ఉన్న జాతి రెండుగా విడిపోయి వర్గపోరుతో రాజకీయంగా నష్టపోతాం తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు ఎలాంటి ఉపయోగం లేదని తెలిపారు. చుందూరు,కారంచేడు ఘటనలో మాల,మాదిగలు కలిసి పోరాటాలు చేయడం వల్లే 1985లో ఎస్సి ప్రివెన్షన్ యాక్టివ్ రావడానికి కీలకపాత్ర పోషించారని ఎస్సి వర్గీకరణ అంశాన్ని హర్యాన, ఉత్తరప్రదేశ్,మద్యప్రదేశ్, మహారాష్ట్ర,గుజరాత్, అస్సాం రాష్ట్రాల షెడ్యూల్ కులాల ప్రజలు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకునేవిధంగా పోరాటాలను ఉత్తేజం చేస్తామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టబోయే భారత్‌బంద్ కార్యక్రమాన్ని మాల జేఏసి సంఘాల నాయకులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. మాలమహానాడు నాయకులు లక్ష్మీనారా యణ, సిఆర్ స్వామి,, ఆంజనేయులు,కోళ్ల ఆంజనేయులు,నగరూరు చంద్ర,చారి లింగప్ప, కుంకనూరు వీరేష్,బాలాజీ,మధుబాబు, కేశవ మాస్టర్, శ్రీనివాసులు, బసాపురం ఎల్లప్ప,బొబ్బిలి,నరేష్‌కుమార్, మార్కెట్ కృష్ణ, యూత్ ప్రెసిడెంట్ జగదీష్,నరసింహులు,ఉమేష్,సాగి రాముడు, లింగంపల్లి మల్లికార్జున, కౌతాళం రాము,కోసిగి ఎంసి ఈరన్న, చంద్ర,రంగ నాయకులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా లోన్ మేళాలను ఏర్పాటు చేయండి

**(మొదటి పేజీ తరువాయి ) :** రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని ఎంట ర్ప్రెనేర్‌షిప్ మీద ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్‌లకు అవగాహన కల్పించేందుకు గాను ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని పెట్టుబడి రుణంలో ఎటువంటి సీలింగ్ లేకుండా పూర్తిగా రీయింబర్స్‌మెంట్ ఇచ్చేలా చూడాలన్నారు. విద్యుత్‌క సంబంధించిన సబ్సిడీని రూ.1.5/- నుంచి రూ.3/- వరకు పెంచేలా చూడాలన్నారు. దళిత్ ఇండియన్ ఛాంబర అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కో ఆర్డినేటర్ దిలీప్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సంస్థల కోసం సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ పాలసీ తరహాలో రాష్ట్రస్థాయి సేకరణ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టరు చల్లా కళ్యాణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆదోని రూరల్,ఆగస్టు 20,ప్రభాతవార్త**

గత మూడు రోజుల క్రిత పట్టణంలో కురిసిన గాలి,వర్షానికి కార్వన్‌పేటలోని ఓ గృహంపై పెద్ద చెట్టు విరిగి ఇంటిపై పడడంతో ఇల్లు ధ్వంసమైన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ యాదవ్ భాదిత కుటుంబ సభ్యులను కలిసి ఇంటిని సందర్శించారు. వర్షం వస్తే పూర్తిగా ఇంట్లోకి నీరు చేరే అవకాశం ఉందని తలచిన రమేష్ యాదవ్ తనకు తోచినంత రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది. ఇలా ప్రకృతి విపత్తులో జరిగిన ప్రమాదాలకు ప్రతిఒక్కరు భాధ్యతగా తమవంతు సహాయం చేయాలని ప్రతిఒక్కరిలో సేవా దృక్పథం ఉండాలని కోరారు. ఆదోని ఎమ్మెల్యేతో మాట్లాడి సబ్ కలెక్టర్‌చే జరిగిన నష్టాన్ని చూపించి భాదితులకు ప్రభుత్వ సహాయం అందేలా చేయాలని ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్‌లను పత్రికా ముఖంగా కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్‌దోకా,పట్టణాధ్యక్షుడు సాయినాథ్,మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్, రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**మాధవరం(మంత్రాలయం),ఆగస్టు 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జరిగిన ఉచిన గుండెవైద్య శిబిరానికి ప్రజలనుండి విశేష స్పందన లభించింది.నవభారత్ వెల్ఫేర్ సొసైటీ,కిమ్స్ కర్నూలు వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు.స్థానిక బస్టాండ్‌వద్దఉన్న పాఠశాలలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.కిమ్స్ మేనేజర్ డా.మోతిభాష ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన పరీక్షలు చేశారు.సుమారు 100 మందికి ఉచితంగా బిపి,షుగర్,ఈసిజి పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమానికి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని విష్ణువర్దన్‌రెడ్డి సెలవిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాఘన్న, ఏఎస్ఐ బందేనవాజ్,పాఠశాల హెచ్ఎం రామ్మోహన్,సురేష్,జానకిరాం,బంగారయ్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్
- ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**ఆదోనిటౌన్, ఆగస్టు20, ప్రభాతవార్త;** ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ పేర్కొన్నారు. ఆదోని లయన్స్ క్లబ్ తరపున మంగళవారం మండలంలోని ఆరేకల్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 120 మంది విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణమూర్తి, దంత వైద్యాధికారులు అల్తాఫ్, అయేషా, వినయ్‌లు తెలిపారు. విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్నారు. మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఆఓగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా, సభ్యులు వనపరాజు, పాఠశాల సిబ్బంది, నర్సులు ఉమాదేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు యం.ఇ.ఓ,గా సుబాన్

**నందికొట్కూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:** నందికొట్కూరు యం.ఇ.ఓ.గా పి.సుభాన్ మంగళవారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న యం.ఇ.ఓ. ఫైజున్నిషాబేగం సస్పెండు కావడంతో ఆమె స్థానంలో నియమితులయ్యారు. పగిడ్యాల యం.ఇ.ఓ.గా ఉన్న సబాన్‌కు పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తు ఆదేశాలు అందడంతో ఆయన భాధ్యతలు చేపట్టారు.

## రైతులు సాంకేతికతను ఉపయోగించుకుని దిగుబడులు పెంచుకోవాలి

**బనగానపల్లె, ఆగస్టు20, ప్రభాతవార్త:** వ్యవసాయంలో నూతన సాంకేతికను ఉపయోగించుకుని రైతులు తమ దిగుబడులను పెంచుకోవాలని సార్క్ దేశాల వాతావరణ అనుకూల వ్యవసాయ కార్యక్రమ ప్రాంతీయ సమన్వయ కర్త డా.కింజాంగ్ సూచించారు. మంగళవారం యాగంటిపల్లె రహదారిలోని కృషివిజ్ఞాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలు అవలంభిస్తున్న రైతుల అనుభవాలు నేరుగా వారి పొలాలను సందర్శించి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కొర్ర మరియు కంది అంతర పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను అలాగే సాంకేతికతను ఇతర ప్రాంత వర్షాధార రైతులు అవలంభించేలా ప్రోత్సహించాలని ఆయన తెలియజేశారు. అలాగే ఆయన కటికవానికుంట, చెర్లోకొత్తూరు గ్రామాల్లో చేపట్టి నీటికుంటలను ఆయన సందర్శించారు. నీటి కుంటల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన తెలియజేశారు. అనంతరం వాతావరణ అనుకూల వ్యవసాయంలో భాగంగా కేవీకేలో పెరటికోళ్ల పెంపకం పై ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో మహిళా రైతులకు పెరటికోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మెట్ట పరిశోధన కో ఆర్డినేటర్ డా.జె.వి.ఎన్.ఎస్.ప్రసాద్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా.జి.ధనలక్ష్మి, సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.సురేష్ కుమార్, మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## వెలుర్తిలో సామాజికతనిఖీ ప్రజావేదిక

**వెల్దుర్తి,ఆగస్టు20,ప్రభాతవార్త**

మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 1.4.2023 నుంచి31.3.2024 వరకు గ్రామాల్లో జరిగిన పనులపై 17వ విడత సామాజిక తనిఖీలకు సంబంధించి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో బహిరంగ విచారణ (ప్రజావేదిక) కార్యక్రమం ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.మండలంలోని 23 గ్రామపంచాయతీలలో 7.8.2024 నుంచి 19.8.2024 వరకు సామాజిక తనిఖీ బృందం తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించారు.ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజాప్రతినిధులతో అధికారులు బహిరంగ విచారణ (ప్రజావేదిక) నిర్వహించారు.ఈ ప్రజావేదిక అంశాలను జిల్లా అధికారులకు నివేదించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి,అడిషనల్ పిడి మాధవీలత,క్వాలిటి కంట్రోల్ అధికారి గంగాధర్,ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప,ఇఓఆర్డీ నరసింహులు,ఏపిఓ రాజునాయక్,ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి

**బనగానపల్లె, ఆగస్టు20, ప్రభాతవార్త:** దేశంలో మహిళలు, బాలికల పై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలను, హత్యలను అరికట్టి మహిళలకు రక్షణ కల్పించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్‌రావు, జిల్లా అధ్య క్షులు బి.మాధవస్వామి కోరారు. దేశంలో మహిళలు, బాలికల పై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా మంగళవారం పట్టణంలో ఏపీటీఎఫ్ మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.మధుసూన్‌రావు, బి.మాధవస్వామిలు మాట్లాడుతూ కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్య, ముచ్చుమర్రిలో గ్రామంలో బాలిక పై అత్యాచారం, హత్య దేశంలో వివిధ ప్రాంతాల్లో బాలికలు, మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని వాటిని అరికట్టి మహిళల్లో, బాలికల్లో ఆత్మ విశ్వాసాన్ని నెలకొల్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు పి.సుబ్బరాయుడు, నాయకులు వెంకటకృష్ణుడు, గోవింద నాయక్, పోలియ నాయక్, రమేష్, సుంకన్న, వీరన్న, కిషోర్, రఫి, చాంద్ బాష, శేఖర్, సుబ్బరాయుడు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

**పత్తికొండ,ఆగస్టు 20,ప్రభాతవార్త :** సెప్టెంబరు 1,2,3వ తేదీల్లో విశాఖలో జరిగే ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య,తాలుక కార్యదర్శి రంగన్నలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐటియుసి తాలుక కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఏఐటియుసి తాలుక అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దేశసంపదను అప్పజెబుతున్నారని విమర్శించారు. ఈ ఏఐటియుసి జాతీయ సమితి సమావేశంలో దేశవ్యాప్త కార్మిక సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిచడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు,కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండుభాష,రంగన్న,రామాంజనేయులు, సుంకమ్మ,దేవయ్య, విజయ్,అక్రంభాషా,హరిఈశ్వర్,గణేష్,నాగరాజు,అబ్బాస్,రాము,ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

**కొత్తపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆయన మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బంది మహిళా పోలీసులకు సమావేశం నిర్వహించారు. గ్రామాలలో శాంతి భద్రత పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు అల్లర్లు, గొడవలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. మండలంలో అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. నాటుసారా, అక్రమ మద్యం, బెల్టుషాపుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సిబ్బంది గ్రామాలలో ప్రజలతో మమేకమై సమస్యలు లేకుండా చూడాలన్నారు. విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాబా ఫకృద్దీన్, సిబ్బంది అయా గ్రామాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## డీలర్లు సకాలంలో డిడిలు చెల్లించి ప్రజాపంపిణీని కొనసాగించాలి

**వెల్దుర్తి,ఆగస్టు20 ,ప్రభాతవార్త :** డీలర్లు సకాలంలో డిడిలు చెల్లించి ప్రజాపంపిణీని సాఫీగా కొనసాగించాలని మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం తహశీల్దార్ మండలంలోని డీలర్లతో సమావేశం అయా ్యరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్లలో ఏమైనా సమస్యలు వస్తే తమకు తెలపాలని డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయరెడ్డి,ఆర్ఐ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పై అవగాహన

- పట్టణమంతా కాలినడకతో తిరిగిన సీఐ కృష్ణయ్య యాదవ్



**బనగానపల్లెరూరల్, ఆగస్టు20, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఈ మేరకు సంబంధిత సిబ్బందిని కూడా కేటాయిస్తామని బనగానపల్లె పట్టణ సీఐ కృష్ణయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పెట్రోల్‌బంకు కూడలి నుంచి జీఎం టాకీస్, ఆస్థానం మీదుగా పాతబస్టాండ్, పొట్టిశ్రీరాములు సర్కిల్, కూరగాయల మార్కెట్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటున్న విషయం అందరికి విదితమే. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య యాదవ్‌తోపాటు వారి సిబ్బందితో కలిసి రద్దీగా ఉన్న ప్రాంతాల్లో కాలినడకన సందర్శించడమే కాకుండా ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళల పై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకుని పట్టణ శివార్లలో గల రవ్వలకొండ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులను కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రాణం చాలా విలువైందని యువత ద్విచక్ర వాహనాల పై అతివేగంగా వెళ్లకూడదని సూచించారు. అలాగే యువత చెడు అలవాట్లకు లోనవ్వకుండా వాటికి దూరంగా ఉండి నిత్యం తల్లిదండ్రులకు అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలను నేర్చుకుని మంచి విద్యాబుద్దులను అలవర్చుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలని సీఐ యువతకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను గాడిలో పెట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తోపుడు బండ్ల పై పండ్లు, కూరగాయాలు విక్రయించే చిరు వ్యాపారులు ట్రాఫిక్ అంతరాయానికి ఇబ్బంది కలిగించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర గెస్టు లెక్చరర్‌కు ధరఖాస్తులు చేసుకోండి

**వెల్దుర్తి,ఆగస్టు20,ప్రభాతవార్త** వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.నాగభూషణరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ 50 శాతం మార్కులు సాధించి ఉండాలని,అభ్యర్థులు తమ ధరఖాస్తులు ఈనెల 22వ తేది సాయంత్రం 3గంటల లోపు కళాశాలలో అందజేయాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## నోట్‌పుస్తకాలు పంపిణీ

**హొళగుంద,ఆగస్టు 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దగోనెహాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,హెబ్బటం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రోటరీక్లబ్ ఆదోని వారు మంగళవారం నోట్ పుస్తకాలు అందచేయడం జరిగింది. మొత్తం 2వేలు పైచిలుకు నోట్ పుస్తకాలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రోటరీక్లబ్ ప్రెసిడెంట్ సందీప్‌రెడ్డి,సెక్రటరీ సైఫుల్లా, రోటరీ క్లబ్ సభ్యులు భరత్‌షా, జీవన్‌సింగ్,షణ్ముఖ,ప్రభాకర్‌గౌడ్,మేఘనాథ్‌రెడ్డిలు హాజరయ్యారు. మండల విద్యాశాఖ తరుపున మండల విద్యాశాఖ అధికారులు-1,2 సత్యనారాయణ,జగన్నాథంలు,పాఠశాలల హెచ్ఎంలు,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది లక్ష్మప్ప,పంపాపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## దోమల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలి



**బనగానపల్లె, ఆగస్టు20, ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అప్పలాపురం గ్రామంలో ప్రపంచ దోమల దినోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అలాగే ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ చిన్న దోమ అతిపెద్ద ప్రమాదమని మరియు దోమ కుట్టకూడదు, దోమ పుట్టకూడదు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రై డే కార్యక్రమం నిర్వహించాలని, దోమ తెరలను వాడాలని సూచించారు. అలాగే అప్పలాపురం గ్రామం నందు అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి శ్యామ్ మ్యామ్ పిల్లలను గుర్తించి పోషకాహారం గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ నందు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మరియు గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జి.సరస్వతి, సూపర్‌వైజర్ అయ్యమ్మ, సిహెచ్‌వో చార్మిల, ఏఎన్ఎం అబీదా మరియు ఉపాధ్యాయులు, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను మరొక మారు పరిశీలించండి

**కోవెలకుంట్ల, అగస్టు 20,ప్రభాతవార్త**



ఓటర్ల జాబితాను మరొక మారు పరిశీలించి సరి చేయాలని తహశీలుదారు ప్రవీణ్‌కుమారరెడ్డి చెప్పారు. మంగళవారము రెవెన్యు కార్యాలయంలో బియల్‌ఓల సమీక్ష సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను సరి చేసుకోవడానికి అవకాశము కలిగిందనిచెప్పారు.పేరు, తప్ప, పోటో తప్పు, అలాగే ఇంటి పేరు, వీది పేరు ,భర్త స్థానములో తండ్రి పేరు ఇలా ఏవైన తప్పులుంటే వాటిని సరి చేయాలని బియల్‌ఓలకు చెప్పారు.

## భాధితుల కొరకు సిఐటియు విరాళాల సేకరణ

**నందికొట్కూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:** వయనాడు వరద భాదితుల సహాయార్థమై పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన కూడలీల వద్ద విరాళాలు సేకరణ చేపట్టారు. మంగళవారం ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, టి.గోపాలక్రిష్ణ మాట్లాడుతు సర్వస్వం కోల్పోయిన వయనాడు భాధితులకు తమ వంతుగా ప్రజలు విరాళాలు అంధించగా రూ.4 వేలు వసూలు అయ్యాయని ఈ మోత్తాన్ని కేరళ సి.యం.రిలీఫ్ ఫండ్ కు జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగన్న, డివైయఫ్ఐ అధ్యక్షుడు డి.బాబు,మున్సిపల్ కార్మీకులు పాల్గొన్నారు.

## మెరుగైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటం


- డీఎంఓ కామేశ్వరరావు

**నంద్యాల టెక్కె, 20 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నూనెపల్లె పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమలు కుట్టడం వల్ల కలిగే వ్యాధులు, నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ మలేరియా అధికారి జి.వరప్రసాదరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వరరావు మాట్లాడారు. 1897లో సర్ రొనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని కనుగొన్నారని, లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ ఆగస్టు 20వ తేదిని దోమల దినోత్సవంగా ప్రకటించిందని, 2024 సంవత్సరంను 'మరింత మెరుగైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని తీవ్రతరం చేయడం'గా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. అలాగే దోమల ద్వారా డెంగ్యూ, చికెన్‌గున్యా తదితర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని దోమకాటు వలన ప్రతి ఏడాది లక్షలాదిమంది అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. దోమలు తేమగా ఉండే ప్రదేశాలలోను, నీరు నిలిచే ప్రదేశాలలోను త్వరగా వృద్ధి చెందుతాయని అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు తదితర వాటిని వినియోగించడం ద్వారా దోమకాటు నుండి రక్షించుకోవచ్చని విద్యార్థులకు వివరించారు.సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, వైద్యులు డా.చంద్రకాంత్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి నెంబర్‌పై పదిమందికి మించి ఉండకూడదు

**నందవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఒక ఇంటి నెంబర్‌పై పదిమంది ఓటర్లకు మించి ఉండకూడదని ఏఎస్ఓ సూర్య ప్రకాష్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరు అదేశాల మేరకు రెవిన్యూ కార్యాలయంలో బిఎల్‌ఓలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ఎంపీడిఓ దశరథరామయ్య, ఆర్ఐ జెర్మియా హాజరయ్యారు. సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాను ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు నిండియున్న యువతీ యువకులను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో డబుల్ ఫోటోలతో, డబుల్ ఓటర్లను, మరణించిన వారిని గుర్తించి ఓటరు రికార్డులలో తొలగించాలన్నారు. వివిధ అడ్రస్‌లలో నివసిస్తున్న వారిని సంబంధించిన పిఎస్‌లకు బదిలీ చేయాలన్నారు. ఈవిధానాలు ప్రతిఒక్క బిఎల్‌ఓలు పాటించాలని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ కృష్ణమూర్తి, బిఎల్‌ఓలు ఇతరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఉమాపతినాయుడు



**ఆదోని,ఆగస్టు 20,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు మంగళవారం ఉండవల్లి నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ సమస్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఇందుకు సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి ఆదోని అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## గ్రామసభలను విజయవంతం చేయండి

**హాలహర్వి, ఆగస్టు20, ప్రభాతవార్త;** ఈనెల 23 నుంచి జరిగే గ్రామసభలను విజయవంతం చేయాలని ఈఓపీఆర్‌డీ మల్లికార్జున అన్నారు. మంగళవారం గ్రామ సభ్యులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి పనులు గ్రామసభ తీర్మానం ద్వారా ఆమోదించాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి పనులు కల్పించేలా చూడాలన్నారు. సకాలంలో కూలీలకు వేతనాలు అందేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై వీధికుక్క దాడి

**కొలిమిగుండ్ల, ఆగస్టు20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని చల్లా కాలనీలో నివాసముంటున్న కొండ లోకేశ్ అనే యువకుడు పై వీధికుక్క దాడి చేసింది. మంగళవారం ఉదయం లోకేశ్ బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తుండగా కుక్క ఆకస్మికంగా దాడిచేసి గాయపరిచిందని తెలిపారు. అధికారులు వీధి కుక్కలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా రాత్రివేళ్లల్లో ప్రయాణిస్తున్న వాహనదారుల మోటర్ సైకిళ్లను వెంబడించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. ఈ కుక్కల వల్ల మోటర్ సైకిల్ వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వీధికుక్కలను అరికట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## వడదెబ్బకొట్టి మహిళ మృతి

**అవుకు, ఆగస్టు 20, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన సాత్రి అచ్చమ్మ (46) నందవరం వడదెబ్బకొట్టి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాత్రి అచ్చమ్మ పట్టణ శివారులోని పొలంలో కూలీకి నాటుకు వెళ్లి మధ్యాహ్నం 3.20 గంటలకు స్పృహకోల్పోయి కిందపడింది. అది గమనించిన తోటి కూలీలు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆమె మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతురాలికి భర్త సాత్రి నాగరాజు, కుమారుడు సాత్రి నాగేంద్రలు ఉన్నట్లు తెలిపారు.

## ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

**గడివేముల, ఆగస్టు20, ప్రభాతవార్త;**

ప్రజలు ఆరోగ్యపరంగా అప్రమత్తంగా ఉండాలని, దోమకాటు నుంచి తప్పించుకునేందుకు జాగ్రత్తలు పాటించాలని వైద్యురాలు మొల్ల జాబిన్ సూచించారు. మంగళవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో దోమల నివారణపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల నివారణకు సంబంధించిన ప్రజలకు అవగాహన కల్పించేందుకే ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. దోమల కారణంగా మలేరియా వ్యాపిస్తుందని 1897లో శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ కొనుగొన్నారని గుర్తు చేశారు. దోమల నివారణకు కలుషితమైన నీటి వినియోగాన్ని నివారించాలని, దోమలు తేమగా ఉండే ప్రదేశాల్లోనూ, నీరు నిలిచే ప్రదేశాల్లోనూ త్వరగా వృద్ధి చెందుతాయన్నారు. అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి పడుకునేటప్పుడు దోమతెరలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ మహేశ్వరరెడ్డి, ఎంపీహెచ్ఎస్, సూపర్‌ఇజర్‌మనోహర్, రాజు, ఏఎన్ఎంలు, సీహెచ్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ రాజేష్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పార్వతి కుటుంబానికి న్యాయం చేయండి

**మంత్రాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న మోడల్‌స్కూల్ బాలికల హాస్టల్‌లో గత 15 రోజులక్రితం ఆత్మహత్యకు పాల్పడ్డ 10వ తరగతి విధ్యార్థిని కురువ పార్వతి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న,ఉపాధ్యక్షులుతగరం థామస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం డిఈఓ శ్యామ్యూల్‌కు పార్వతి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ వార్డన్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకొని విధులనుండి సస్పెండ్ చేయాలన్నారు.విధ్యార్థిని ఆత్మహత్యకు పాల్పడి సుమారు 15రోజులు కావస్తున్నా నేటివరకు అధికారులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు.హాస్టల్ వార్డన్‌ను సస్పెండ్ చేయకపోతే త్వరలోనే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములుగౌడ్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీచేసిన ఆర్డీవో మల్లికార్జునరెడ్డి

**కొలిమిగుండ్ల, ఆగస్టు20, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం నంద్యాల ఆర్డీవో మల్లికార్జునరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ బాల ఈశ్వరరెడ్డి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి తప్పులు జరగకుండా విధులు నిర్వహించాలని, రెవెన్యూ సమస్యల పరిష్కారారినికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఉప్పొంగుతున్న వాగులు,వంకలు

:- వర్షపునీటితో మునిగిన పంటపొలాలు
:- రాకపోకలకు అంతరాయం

**ఆలూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త**





ఆలూరు నియోజకవర్గంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురవడంతో వాగులు,వంకలు ఉప్పొంగాయి. వరదనీటి ఉధృతానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆలూరుకు సమీపంలో గుంతకల్ రోడ్డులో ఉన్న కల్లెవంక ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వరదనీరు పంటపొలాల్లోకి ప్రవహించడంతో వందలాది ఎకరాల్లో రైతులు వేసుకున్న కందిపంట నీటి ప్రవాహంతో నిండిపోయింది. దీంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టాం తమ కళ్లెదుటే పంటలు నీటిలో మునిగిపోవడంతో రైతుల బాధలు వర్ణణాతీతమన్నారు. నియోజకవర్గంలోని హొళగుంద మండలం మార్లమడికి గ్రామ సమీపంలో ఉన్న హగరి వేదావతి నది వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది. అలాగే ఆదోని,హొళగుంద మార్గంలో నాగనాథనహళ్లి దగ్గర వంక వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే హాలహర్వి మండలంలో అమృతాపురంలో వెలసిన టోపిమారెమ్మ అవ్వ,గూళ్యం గ్రామంలో వెలసిన దిబ్బల సోమ లింగేశ్వర దేవాలయాలు వరదనీటితో మునిగాయి. నియోజకవర్గంలోని మండలాల్లో వర్షాపాతం ఆలూరు 7.8,చిప్పగిరి మండలం 5.8,హాలహర్వి మండలం 13,ఆస్పరి మండలం 6.5సెం.మీలు నమోదైంది.

## ప్రజల అవసరాలు తీర్చడానికి ముందు ఉంటాం




**ప్యాపిలి ఆగస్టు20ప్రభాతవార్త:** ప్రజల అవసరాలను తీర్చడానికి జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ ముందు ఉంటుందని ఏవిపి సురంజన్ సర్కార్, జిఎం అమిత్‌కుమార్‌లు అన్నారు. మండల పరిధిలోని నేరేడుచర్ల, బోంచెర్వుపల్లె గ్రామాలలో మంగళవారం సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా జెఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ ఆర్వో ప్లాంట్ వలన గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందని తెలిపారు. రోజుకు ఎనిమిది గంటలు ప్రజలకు నీటి కోరత లేకుండ అందిస్తామన్నారు. భవిష్యత్తులో కూడ సామాజిక కార్యక్రమాలు తమ సంస్థ చేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇన్‌చార్జీ మల్లికార్జున, సంతోష్, సిఎస్ఆర్ అనిల్‌కుమార్, నేరెడుచర్ల సర్పంచ్, బోయినపల్లె సర్పంచ్ రాయుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మినిగోగులాల షెడ్డులకు దరఖాస్తు చేసుకోండి

పశుసంవర్ధకశాఖ ఆసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జీ అధికారిణి అరుణ

**ఆత్మకూరు, ఆగష్టు20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జాబ్‌కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి పశువులకు, మేకలకు, కోళ్లకు, గొర్రెలకు మిని గోగులాల షెడ్డులకు నిర్మాణ పనులు చేపట్టుకునేందుకు రైతులు పశుసంవర్ధక వైద్యశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జి అధికారిణి అరుణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరివేన పశుసంవర్ధకశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో మొత్తం 25మిని గోగులషెడ్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అమలు వచ్చాయని తెలిపారు. 90శాతం రాయితి ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా సబ్సీడి అందిస్తుందని వివరించారు. మిగతా పదిశాతం అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వానికి చలాన అందించాలని గుర్తు చేశారు. మినిగోగులకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల జాబితాను తయారు చేసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ అధికారులు నిర్వహించే గ్రామ సభలో రైతుల వివరాలను వెల్లడిస్తామని అన్నారు. ముఖ్యంగా పశువులకు వ్యాదులు సంబవించకుండా ఈనెల 20వతేది నుంచి వచ్చే నెల 18వతేది వరకు గాలి కుంట్ల టీకాలు వేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని అన్నారు. బ్రూసిల్లా వ్యాక్సిన్‌ను ఆడ దూడలకు వేసేందుకు నట్టల నివారణ చేసేందుకు తదితర వ్యాక్సినేషన్ మందులు పశువులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రైతన్నలకు పాడి పరిశ్రమ క్రింద సబ్సీడి ద్వారా జోన్న, మొక్కజోన్న రైతులకు విత్తనాలు అందిస్తామని అన్నారు. ఇది వరకే 400ల కేజిల సబ్సీడి విత్తనాలను రైతులకు అందించేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఏవైన మూగ జీవాలకు వ్యాదులు సంభవిస్తే వెంటనే పశుసంవర్ధక అధికారుల దృష్టికి తీసుకోని రావాలని సూచించారు.

## న్యాయశాఖ మంత్రిని మర్యాద పూర్వకముగా కలిసిన ఊర్దుడిప్యుటిఇన్స్పెక్టరు

**నంద్యాల, హస్పటల్ ,అగస్టు 20,ప్రభాతవార్త**



నంద్యాల పట్టణంల్లఓ ఉర్దూ పాఠశాలల బలోపేతము చేయుటకు నియమించిన ఊర్దు డిప్యుటి ఇన్స్పెక్టరు షేక్ హస్మద్దీన్ మంగళవారము రాష్ట్ర మంత్రి యన్‌యండి ఫరూకఖు మర్యాదపూర్వకముగా కలిసి శుబాకాంక్షలు తెలిపారు. అంధ్రప్రదేశ్ ఉర్దూ టీయరు ్స అసోషియేషన తరుపున న్యాయశాఖ మరియు మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ దీనికి కృసి చేసిన జిల్లా విద్యాశాఖాదికారి ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఉర్దూ టీచర్ల సమస్యలను పరిస్కారించాలని మంత్రిని కోరారు.

## ఖాళీగా ఉన్న అధ్యాపకుల భర్తీకి ఆదేశాలు

**ప్యాపిలి ఆగస్టు20 ప్రభాతవార్త :**

ప్యాపిలి జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న మాథ్స్, బోటనీ అధ్యాపకుల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆయా సబెక్టులో 50శాతం మార్కులు సాధించిన నిరుద్యోగులు కళాశాలలో ఈ నెల 24న ధరఖాస్తులు చేసుకోవాలని , 26న డెమో, ఇంటర్వ్యూ నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎంపిక అయిన వారికి గంటకు రూ150ల ప్రకారం నెలకు పది వేల రూపాయల వేతనం చెల్లిస్తా్రని వివరించారు. ఆసక్తి కలిగిన వారు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఆత్మకూరు రేషన్ డీలరుల అసోసియేషన్ ఏకగ్రీవం


అధ్యక్షులుగా శివప్రసాద్‌రావు

**ఆత్మకూరు, ఆగష్టు20, ప్రభాతవార్త:** రేషన్ డీలరుల అసోసియేషన్ అధ్యక్షుడుగా మండల పరిధిలోని బాపణంతాపురం గ్రామానికి చెందిన శివప్రసాద్‌రావు ఏకగ్రీవం కావడం జరిగిందని మంగళవారం విలేకరులకు తెలిపారు. మండల ఉపాధ్యాక్షులుగా సిద్దాపురం గ్రామానికి చెందిన డీలరు ఎస్తేరయ్య, ట్రెజరర్‌గా ఆత్మకూరు పట్టణానికి చెందిన మంగలూరి వెంకటేశ్వర్లును ఎంపిక చేసిన్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం హర్శించదగ విషయమన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రేషన్ డీలరు అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారికి, ఆత్మకూరు తహశీల్దార్‌కు పలువురుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏబీసీడీ వర్గీకరణకు పోరాడిన నాయకులకు సన్మానం

- సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

**కౌతాళంరూరల్, ఆగస్టు20, ప్రభాతవార్త;** ఎస్సీ, ఎఈస్ట ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో అనుకూల తీర్పుపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగల చిరకాల కల నెరవేరబోతున్న సందర్భంగా వర్గీకరణ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన కౌతాళం మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కౌతాళం ఆనంద్‌రాజు, భక్త శిరోమణి, కౌతాళం జాన్, కుంబళూరు శంకరయ్యలను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌ను కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**నందికొట్కూరు,ఆగష్టు 20,ప్రభాతవార్త:**



ఇటీవలే నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు స్థానిక తహసిల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో కలిపి సన్మానించారు. ఈ సంధర్భంగా తహసిల్దార్ మాట్లాడుతు నందికొట్కూరు నియోజకవర్గ ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే తన వంతుగా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిజిఇఎ అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, నర్సరాజు, సహాధ్యక్షులు రషీద్, ఉపాధ్యాక్షురాలు భువనేశ్వరీ, సెక్రటరీ శ్రీనువాసులు, వి.ఆర్.ఓలు మరియు ఇరిగేషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ కార్యాలయాన్ని సంక్షేమ బాలికల వసతికి ఇవ్వండి

- అక్రమంగా నిర్మించిన భవనాన్ని అప్పగించండి



**ఆదోని,ఆగస్టు 20,ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అనుచరుడైన ఎర్రస్వామి ఆధీనంలో ఉన్న వివాదస్పదమైన భవనాన్ని అప్పగిస్తే సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం ఆదోనిలో ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో ఎస్‌కెడి కాలనీలో ఎన్‌జీఓ హోం పక్కన నిబంధనలకు విరుద్ధంగా మూడంతస్తుల భవనాన్ని నిర్మించారన్నారు. ఎన్‌జిఓ అసోసియేషన్ నుండి 99ఏళ్లు అక్రమ మార్గంలో లీజు తీసుకుని మున్సిపాలిటీ అనుమతులు లేకుండా భవనం నిర్మించారన్నారు. ఆ భవనంలో ప్రస్తుతం వైసిపి కార్యాలయంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్నారు. ఈ ఏడాది జూన్‌లో మున్సిపల్ అధికారులు ఆ భవనం అక్రమ నిర్మాణం అని గుర్తించి నోటీసు ఇవ్వగా సరైన సమాధానం చెప్పకుండానే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. ఎప్పటికైనా స్టే ఎత్తి వేయవచ్చని అప్పుడైనా మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుని భవనాన్ని కూల్చే అవకాశం లేకపోలేదన్నారు. అలాకాకుండ కోర్టులో ఉన్న కేసును వాపాసు తీసుకుని ప్రభుత్వానికి అప్పగిస్తే ఆ భవనంలో బాలికల సంక్షేమ హాస్టల్ నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. తాను తీసుకున్న నిర్ణయానికి అన్ని పార్టీల నాయకులు పురప్రముఖులు మద్దతు తెలపాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డికి కనువిప్పు కలిగేలా ప్రతిఒక్కరు పోస్ట్‌కార్డు రాసి భవనాన్ని అప్పగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు బాగా చదువుకుని భవిషత్తులోమంచి పౌరులుగా తయారు కావాలి

- ఇండియన్ బ్యాంకు మేనేజరు రుక్మాంగద

**పగిడ్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



విద్యార్థులు బాగా చదువకుని భవిషత్తులో మంచి పౌరులుగా తయారు కావాలనీ పడమర ప్రాతకోట ఇండియన్ బ్యాంకు మేనేజరు రుకా ్మంగద అన్నారు. పగిడ్యాల మండల ఎన్.గణపురం ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఇంటియన్ బ్యాంకు మేనేజరు రుకా ్మంగద ఆయన సతీమణి సందర్శించారు.పాఠశాలలో చదువుతున్న 22 మంది విద్యార్థినీ విద్యార్థులకు అన్ని విదాల ఉపయోపడే కిట్లను వారి సొంత ఖర్చుతో అందజేయడంతో విద్యార్థినీ,విద్యార్థుల మొఖాల్లో ఆనందం వెల్లువరిసింది. విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్సిల్ బాక్స్‌లు, కీయాన్స్ బాక్స్ కలర్ పెన్సిల్స్ బాక్స్‌లు,స్కేల్లు దీంతోపాటు ఆడుకునే ఆటవస్తువులు బ్యాంకు మేనేజరు దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంకు మేనేజరు రుక్మాంగద మాట్లాడుతూ మారు మూల గ్రామంలో పాఠశాల పరిసరాలు బాగా ఉన్నాయన్నారు. " కష్టాలు సుఖాలు కావడికుండలు " లాంటివనీ వాటిని తాను చవిచూశానన్నారు. ఎంత వున్నా వెంట ఏమీ తీసుకుని పోయేదిఏమీలేదనీ పేద పిల్లలకు సహాయంచేయడంలో ఎంతో తృప్తివుంటుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకుని భవిషత్తులో మంచి పౌరులుగా తయారు కావాలన్నారు. చిన్నప్పటి నుండే ఇతరులకు సహాయం చేసేసేవా గుణం అలవర్చుకోవాలన్నారు. అరోగ్యాలను దృష్టిలోవుంచుకుని విద్యార్థినీ విద్యార్థులు పరిశుభ్రతను తప్పని సరిగా పాటించాలనీ ఇండియన్ బ్యాంకుమేనేజరు రుక్మాంగద అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలో ఇండియన్ బ్యాంకు మేనేజరు రక్మాంగద పాఠశాలను సందర్శించడానికి వచ్చి కొత్తగా బ్యాంక మేనేజరుగా ఇటీవల బాధ్యతలు చేపట్టాననీ పరిచయం చేసుకున్నారన్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతోషం వ్యక్తం వ్యక్తం చేస్తూ మీకు ఏమి కావాలనీ అడిగగా మీరు అడగటం మాకు చాలా అనందదాయకం మీకు తోచిన సహకారం అందించమనీ కోరాననీ అన్నారు. మంగళవారం మా పాఠశాలకు బ్యాంకు మేనేజరుతో పాటు ఆయన సతీమణి వచ్చి 22 మంది విద్యారులకు సంబంధించిన వస్తువులను అందజేయడం అభినందనీయమనీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముర్తుజావలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుజగదీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం

- ఎంపిపి ఎర్రనాగప్ప

**తుగ్గలి,ఆగస్టు 20,ప్రభాతవార్త :** గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపిపి ఎర్రనాగప్ప అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సావిత్రి సమక్షంలో ఎంపిపి ఎర్రనాగప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు వారి వద్ద ఉన్న ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ముందుగా ఏపిఓ రామకృష్ణ మాట్లాడుతూ 23న అన్ని గ్రామ పంచాయతీలలో ఒకరోజు గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో రైతులకు,ప్రజలకు ఉపయోగపడే పనులను గ్రామసభ ద్వారా గుర్తించి మండలాధికారికి పంపడం జరుగుతుందన్నారు. ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. గతంలో ఉన్న ఉపాధ్యాయులు ప్రమోషన్లపై వెళ్లడంతో మండలంలో సుమారు 40మంది ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఏర్పడింది కనుక ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల కొరతను తీరుస్తామని అన్నారు. వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులు,ప్రజలు పాముకాటుకు గురై చనిపోతున్నారని పాము కాటుకు గురైన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కావున పాము కాటుకు గురైన వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి విద్యుత్,వీధిలైట్ల సమస్య ఆయా గ్రామాల్లో పేరుకుపోయాయని పంచాయతీ కార్యదర్శులు,విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో సభా దృష్టికి పలువురు ప్రజాప్రతినిధులు తీసుకొచ్చారు. గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ్యం,విద్యుత్,వీధిదీపాల సమస్యలను అన్ని పంచాయతీల కార్యదర్శులు,సర్పంచ్‌లతో పరిష్కార మార్గం చూపాలని కోరారు. అనంతరం ఎంపిపి ఎర్రనాగప్ప మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చూపి గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్‌వాడి హాస్టల్స్‌తో పాటు మరిన్ని ప్రభుత్వ కార్యాలయాల పర్యవేక్షణ కొరవడిందని,రాబోయే రోజులలో కార్యాలయాలను తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన వివిధ శాఖల అధికారులకు సోకాసులను ఇవ్వాలని ఎంపిడిఓను ఆయన కోరారు. గైర్హాజరైన వివిధ శాఖల అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,ఇంచార్జ్ తహశీల్దార్ నాగరాజు,ఏఓ నాగమ్మ,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,ఈఓఆర్‌డి గోపాల్,గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## యజమాని మృతితో మనస్థాపం చెంది వృద్ధుడు మృతి

**మద్దికెర,ఆగస్టు 20,ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన మద్దికెరలో మాజీ వార్డుమెంబర్ చాకలి నాగేష్ గత కొన్ని రోజులుగా బరికి గణేష్ అనే వృద్ధుడికి అన్నం పెట్టి చేరదీశాడు. అయితే గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో యజమాని నాగేష్ మరణించడంతో మనస్థాపం చెంది కుషించిపోయి మంగళవారం సాయంకాలం బ్రహ్మయ్య గుడి దగ్గర నిద్ర మత్తులోనే మరణించడం జరిగింది. మృతుడు ఎక్కడనుండో వలస వచ్చి కొన్నిరోజులు గంగమ్మ పూజారిగా కూడా అమ్మవారికి సేవలు చేశాడు. మృతిచెందిన విషయాన్ని రెవెన్యూ అధికారి రంగస్వామి,ఎస్ఐ విజయ్ కుమార్‌నాయక్‌లు తెలుసుకుని మృతుని వివరాలు ఆరా తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జనసేవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు విరుపాక్షి స్వామికి సన్మానం

**ఆదోని రూరల్,ఆగస్టు 20,ప్రభాతవార్త :** జనసేవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు విరుపాక్షి స్వామిని గుంతకల్ ఆర్టీఓ వాక్ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్ నందు సత్కరించి సన్మానించారు. జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని సత్కరించారు. అందులో భాగంగా పట్టణానికి చెందిన జనసేవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు విరుపాక్షి స్వామిని గుంతకల్ ఆర్టీఓ వాక్ శ్రీనివాస్‌రెడ్డి శాలువా,పూలమాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా గుంతకల్ ఆర్టీఓ మాట్లాడుతూ నేటి యువకులు విరుపాక్షి స్వామి ఆదర్శమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## నందికొట్కూరు మండల విద్యాధికారిపై సస్పెన్షన్ వేటు

**నందికొట్కూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:**

విధుల పట్ల నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నదన్న ఆరోపణలపై నందికొట్కూరు మండల విద్యాధికారి ఫైజున్నిషాబేగం ను సస్పెండ్ చేస్తు రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కే.శామ్యుల్ మంగళవారం సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 7వ తేదీన జరిగిన ఆన్‌లైన్ సమావేశానికి హాజరు కాలేదని అలాగే ఈ నెల 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలలో జిల్లా అధికారులు వచ్చిన ఆమె సమయపాలన పాటించకుండా విధుల నిర్లక్ష్యం వహించిందని జిల్లా అధికారుల సమాచారం మేరకు ఆమెపై చర్యలు తీసుకున్నట్లుగా అధికారులు తెలిపారు.

## దివ్యాంగుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం..!

- సీనియర్ అడ్వకేట్ ప్రవీణ్

**ఆలూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త :** దివ్యాంగుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ అడ్వకేట్ ప్రవీణ్,అడ్వకేట్ ప్రసాద్‌రావులు అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలోని భవిత కేంద్రం నందు భవిత కేంద్రం ఉపాధ్యాయుడు రాందాస్ అధ్యక్షతన మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ అడ్వకేట్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందించేందుకు సమగ్ర శిక్ష ద్వారా వారికి రావాల్సినటువంటి అలవెన్స్,ఉపకరణాలు,ప్రత్యేక శిక్షణ కొరకు భవిత కేంద్రాలు,పెన్షన్ రూ.6వేలు వీటన్నింటి ద్వారా దివ్యాంగులకు సహాయం చేస్తుందన్నారు. దివ్యాంగ పిల్లలకు కావాల్సింది ప్రోత్సాహం,ఆదరణ అని వారి మీద జాలిపడకుండ సహాయం చేస్తే సమాజంలో బ్రతకగలుగుతామని దివ్యాంగులు అంటే దేవుడి బిడ్డలు అని తెలియజేశారు. దివ్యాంగులకు సంబంధించిన ఏ సమస్యనైనా కూడా లీగల్ కమిటీకి తెలియజేస్తే సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నిస్తామని, అందుకే ఆలూరు కోర్టు నందు మండల లీగల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్కడకు తీసుకొచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు. దివ్యాంగులను వారి వైకల్యాన్ని పెట్టి పేర్లు విలవరాదన్నారు. దివ్యాంగులైనప్పటికీ ఎంతోమంది జీవితంలో విజయం సాధించారని వారిలో ఉపాధ్యాయులు,బ్యాంకులో పనిచేసే వారు,కలెక్టర్లు అయిన వారు ఉన్నారన్నారు. వైకల్యం అనేది లోపం మాత్రమేనని లోపాన్ని అధిగమించడానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అందరు వారికి సహాయం చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు గోవిందప్ప,ఉపాధ్యాయులు బిటి లక్ష్మన్న,దివ్యాంగులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బయో జైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**దేవనకొండ, ఆగస్టు 20,ప్రభాతవార్త :**

బయో స్టాడ్ ఇండియా లిమిటెడ్ తరపున రూ.2500లు 10వ తరగతి విద్యార్థులకు ఆదోని డివిజన్ మొత్తం దాదాపు రూ.లక్ష చొప్పున ఉపకార వేతనాలు అందచేసినట్లు సీనియర్ ఏఎస్ఎం టి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యనభ్యసించే విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీరికి బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ సహకారం అందిస్తుందన్నారు. దేవనకొండ మండల మెయిన్ స్కూల్ నందు వివిధ గ్రామాల విద్యార్థిని,విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయో స్టాడ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో తమ పాఠశాల విద్యార్థులకు బయో జైమ్ ప్రగతి స్కాలర్‌షిప్ పంపిణీ చేసినట్లు ఇంచార్జ్ హెచ్ఎం మద్దిలేటి తెలిపారు. ఏఎస్ఎం వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ గత ఐదేళ్లుగా దేశవ్యాప్తంగా నాలుగు వేల మంది విద్యార్థులకు కోటి రూపాయల స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నదని కార్పొరేట్ సామాజిక బాధ్యత పథకం కింద తమ సంస్థ పథకం కింద తమ సంస్థ రైతుల పిల్లల చదువులకు ప్రోత్సాహకాలు ఇస్తోందన్నారు. అందులో భాగంగానే ఈ పాఠశాలలో పదిమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపింది. స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వెంకటసాయి ట్రేడర్స్ అధినేత సదా శివరావు,కట్టా వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈ సమావేశంలో కంపెనీ స్టాఫ్ రఘు,రామాంజి,రవి,రవికుమార్,పాఠశాల ప్రిన్సిపల్ మద్దిలేటి,ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నింధితులను కఠినంగా శిక్షించాలి.. డాక్టర్లకు భద్రత కల్పించాలి..!

- డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా

**ఆలూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త :** ఆర్‌జికార్ ఆసుపత్రి హత్యాచార ఘటనపై సమగ్ర విచారణ చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా నింధితులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,ఐద్వ మండల కార్యదర్శి రత్నమ్మలు అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ఐద్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మోడల్ స్కూల్,గర్ల్స్ హైస్కూల్,జూనియర్ కళాశాల,ఐటిఐ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీలతో కలిసి కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం,హత్యను ఖండిస్తూ వారు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌జి కార్ ఆసుపత్రిలో పిజి డాక్టర్ రాత్రి 2గంటల వరకు వైద్య సేవలు అందించి రెస్ట్ తీసుకోవడానికి రూం లేకపోవడంతో సెమినర్ హాలులో నిద్రిస్తుంటే కలకత్తా పోలీస్ విభాగంలో కాంట్రాక్ట్ పోలీస్‌గా పనిచేస్తున్న వ్యక్తి అనతితో పాటు బృందం వెళ్లి రేప్ చేసి హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు,పిజి డాక్టర్లు చేస్తున్న డిమాండ్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు,ఆసుపత్రులలో డ్యుటీలో ఉండే డాక్టర్లకు భద్రత కల్పించాలని,డ్యూటీలో అలసిపోతే అక్కడే రెస్ట్ తీసుకోవడానికి గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలపై జరుగుతున్న అత్యాచారం, హత్యలు,లైంగిక హింసలను ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బెంగాల్ ఆర్‌జి కార్ కాలేజీలో జరిగిన ఘటనలో మమతా బెనర్జీ ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజీనామా చేస్తే వెంటనే 24గంటల్లో ఇంకో ఆసుపత్రిలో ప్రిన్సిపల్‌గా వేయడం,గుర్తుతెలియని వ్యక్తులు ఆసుపత్రిలోకి ప్రవేశించి అత్యాచారం జరిగిన ఘటన ప్రాంతాన్ని ధ్వంసం చేయడం పోలీస్ వ్యవస్థలో పనిచేసిన ఓ దుర్మార్గుడు ఇలాంటి రేపిస్టుగా ఉండడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. హత్యాచారానికి గురైన పిజి డాక్టర్ శరీరంపై ఉన్న గాయాలను ఆమె తప్పించుకోవడానికి ప్రయత్నించిన పద్దతులను గుర్తించినప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరిమూర్తి,మండల ఉపాధ్యక్షుడు ఉలిరాజు,బసవరాజు,నాయకులు అకీర్ ఆనంద్,జగదీష్,మణి,ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గౌసియాబీ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం

- ఉప్పొంగిన హంద్రీ నది పంటపొలాలు మునక

**దేవనకొండ, ఆగస్టు 20,ప్రభాతవార్త :** హంద్రీ నది వరద నీటి వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని తహశీల్దార్ జయన్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామ సమీపంలో హంద్రీనీవా ఉప్పొంగటంతో పంట పొలాలు నీట మునిగిపోయాయి. సోమవారం రాత్రి హంద్రీ నది ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి హంద్రీనదికి భారీగా వరదనీరు వచ్చింది. వరదనీరు పంట పొలాల్లోకి వెళ్లడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవనకొండ తహశీల్దార్ జయన్న హంద్రీ నదిని,నీట మునిగిన పంటపొలాలను పరిశీలించారు. ఈ వరదల వల్ల మండల పరిధిలోని అలారుదిన్నె,కుంకనూరు,పొట్లపాడు,తెర్నేకల్,బెల్లందొడ్డి గ్రామాలలో దాదాపు 1500ఎకరాలలో పంటలు నీట మునిగిపోయాయి. వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## నందికొట్కూరు మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన పి.సుభాన్

**పగిడ్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త :** నందికొట్కూరు మండల విద్యాశాఖాధికారిగా పి.సుభాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పగిడ్యాల మండలం విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న పి.సుభాన్ అదనంగా పూర్తిబాధ్యతలతో నందికొట్కూరు మండల విద్యాశాఖాధికారిగా కడప ప్రాంతీయ సంచాలకులు, నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి సుధాకరెడ్డి అదేశాలమేరకు నందికొట్కూరు విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు పి.సుభాన్ తెలిపారు. పగిడ్యాల మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు నిర్వహించడంతోపాటు నందికొట్కూరు మండల విద్యాశాఖాధికారిగా పూర్తిబాధ్యతలు నిర్వహించడం జరుగుతుందనీ నందికొట్కూరు మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన పి.సుభాన్ తెలిపారు.

## ఈ పంటనమోదు తప్పనిసరి : ఏఓ పవన్‌కుమార్

**తుగ్గలి,ఆగస్టు 20,ప్రభాతవార్త**

ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందాలంటే ప్రతి రైతు పంటనమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ పవన్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలి రెవెన్యూలోని పొలాలను ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ నాగరాజు,విఆర్ఓ రెహమాన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాయింట్ అజమాయిసి ఈ పంట నమోదును సెప్టెంబరు 10లోపు ప్రతిరైతు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పంట నష్ట పరిహారం,పంటల భీమా, సున్నావడ్డీ,పంట కొనుగోలు అందుతాయన్నారు. అలాగే కౌలు చేస్తున్న ప్రతిరైతు కౌలు కార్డును రెవెన్యూ అధికారి వద్ద తీసుకోవాలని కౌలు కార్డు ఉంటేనే రైతుకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ స్రవంతి,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లోహిత్,విఆర్ఏలు నాగేష్,హంపయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా రైతుకు చెడు చేయం..

**- డీయస్పీ రామాంజనేయ నాయక్**



**మిడుతూరు, ఆగస్టు20, ప్రభాతవార్త;**
రైతులందరూ మాకు ఒకటేనని ప్రాణం పోయినా రైతులకు చెడు చేసే పనులు చేయమని, అలాంటి నిర్ణయాలు తీసుకోమని డీయస్పీ రామాంజనేయనాయక్ అన్నారు. మండలంలోని మద్దిగుండం చెరువు సాగునీరు వాడుకునే విషయంలో జలకనూరు, సుంకేసుల గ్రామాల మధ్య నెలకొన్న జల వివాదం ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. రెండు గ్రామాల రైతులు పది రోజులుగా సమస్య పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ రాజకుమారిని కలుసుకున్నారు. అంతేగాకుండా రెండు గ్రామాల మధ్య శాంతి భద్రతల సమస్య కూడా తలెత్తడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. దీంతో అధికారులు వేగంగా అడుగులు వేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఒక బృందం ఏర్పాటు చేసి రెండు గ్రామాల రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి మార్గం చూడాలని ఆదేశించారు. దీంతో డీయస్పీ రామాంజనేయనాయక్, ఆర్డీఓ దాసు, సీఐ సుబ్రహ్మణ్యులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెండు గ్రామాలకు రైతులతో విడివిడిగా అభిప్రయాలను తీసుకొని వారితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీయస్పీ, ఆర్డీఓ, సీఐలు మాట్లాడుతె చెరువు కింద మొదటి నుంచి జలకనూరు గ్రామ రైతులు ఆయకట్టు దారులుగా ఉన్నందున వారు చెరువు నీరు ఉపయోగించుకోవచ్చున్నారు. ఇక సుంకేసుల గ్రామ రైతులు చెరువు నుంచి విద్యుత్ మోటార్లతో సాగునీరు వాడుకోవడంతో సమస్య మొదలయ్యిందని, ప్రస్తుతం ఇప్పటివరకు వేసుకున్న పంట వరకు నీరు వాడుకోవచ్చున్నారు. చెరువులో సాగునీరు కొత్తగా ఉన్నందున సుంకేసుల రైతులు రెండవ పంట వేసుకుంటే నీరు సరిపోదన్నారు. కనుక రెండో పంట వేసుకోవడానికి అవకాశంలేదని అధికారులు చెప్పారు. ఈ యేడాది పంట కాలం అయిపోయాక వచ్చే యేడాది చెరువు నీటి వాడకంపై రెండు గ్రామాల రైతులతో కమిటీ బృందం మరోసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అప్పుడు ఇరు గ్రామాల రైతులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పటివరకు రైతులు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఒకే కుటుంబంలాగా అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. అధికారుల నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని రైతులు ఆమోదం తెలిపారు. అనంతరం అధికారులు మద్దిగుండం చెరువును పరిశీలించడానికి వెళ్లారు. అధికారులు చెరువును ప్రత్యక్షంగా పరిశీలించి భవిష్యత్‌లో రెండు గ్రామాల మధ్య సాగు నీటి సమస్య తలెత్తకుండా ఒక మంచి నిర్ణయం తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ ఓబులేష్, ట్రాన్స్‌కో అధికారులు శ్రీనివాసులు, క్రాంతికుమార్, మైనర ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బయో మందులు లక్షల్లో వ్యాపారం..!

**- అవగాహన లేక మోసపోతున్న రైతులు**
**- వ్యవసాయాధికారుల పర్యవేక్షణ లోపం...**




**నందవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు మరింత రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతుంది. రైతులు అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో అనేక పథకాలు ప్రవేశపెట్టింది. క్షేత్రస్థాయిలో రైతులు పండిస్తున్న పంటకు ఎలాంటి మందులు పిచికారి చేయాలనే దానిపై అవగాహన కల్పించడంలో లక్షలు వెచ్చించి వ్యవసాయ అధికారులను నియమించింది. వ్యవసాయ అధికారులు మాత్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవసాయరంగంలో విఫలమవుతున్నట్లు కనిపిస్తోంది. రైతులు వరి, పత్తి, మిర్చి తదితర పంటలకు పురుగుమందులపై అవగాహన కల్పించకపోవడంతో బయో ఫెస్టిసైడ్స్‌పై మక్కువ చూపుతున్నారు. ఇటీవల కాలంలో నాగలదిన్నె వంతెన ప్రారంభమయింది. కొంతమంది తెలంగాణ బయో ఫెస్టిసైడ్స్ కంపెనీలను అసరగా చేసుకొని నందవరంలో విచ్చలవిడిగా బయో మందులు రైతులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. కొందరి రైతుల వద్ద ముందుగానే డబ్బులు వసూలు చేసి వారికి కావాల్సిన మందులు ఎలాంటి షాపులకు సంబంధం లేకుండా వాహనాల ద్వారా ఇంటి వద్దకే డోర్ డెలివరీ ఇస్తున్నారు. నందవరం మండలం బయో మందులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఈనకిలీ మందులతో నందవరం మండలంలో లక్షల్లో వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. కేవలం అవగాహన లేని రైతులకు బయో మందులు అమ్ముతున్నారు. ధరల్లో సైతం తేడాలు ఉండడం, మందుల పేర్లు కూడ ఒక అక్షరం తేడాతో ఒకే విధంగా ఉండడంతో రైతులు బయో మందుల వైపు మొగ్గుచుపుతున్నారు. ఈమందులకు ఎలాంటి గ్యారెంటి లేకపోవడంతో రైతులు వేసిన పంటలు దెబ్బతింటున్నాయి. బయో మందుల వ్యాపారం ద్వారా మండలంలో మూడుపువ్వులు ఆరుకాయలుగా అంచలంచలుగా జరుగుతుంది. ఇంత జరుగుతున్న వందల మంది బలవుతుంటే వ్యవసాయ అధికారులు మాత్రం తమకేమి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఒక పక్క అవగాహన లేక రైతులు నష్టపోతుంటే మరో పక్క రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతుంది. దీనికి వ్యవసాయ అధికారుల పర వ్యవేక్షణ లోపం అని గట్టిగా వినిపిస్తోంది. జిల్లా అధికారులు బయోమందుల వ్యాపారాలను గుర్తించి అట్టివారిపై చర్యలు తీసుకుంటారా లేక అలాగే కొనసాగిస్తారా వేచి చుద్దాం.



## ఉదృతంగా పారుతున్న నీరు

**పత్తికొండ, ఆగస్టు 20,ప్రభాతవార్త**
ఆదోని రోడ్డు చిన్నహుల్తి గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి నందు వరదనీరు ఉదృతంగా పారుతుంది. నీటి ప్రవాహంలో ఇరుకున్న మహిళా భాదితులను ఫైర్ సిబ్బంది సురక్షిత ప్రాంతానికి తరలించారు.


## మీ వ్యక్తిగత శుభ్రత మీ చేతుల్లోనే ఉంది

**- నిర్లక్ష్యం చేయకండి : సిఐ**



**కోవెలకుంట్ల, అగస్టు 20,ప్రభాతవార్త**
మీ వ్యక్తి గత శుబ్రత మీ చేతుల్లోనే ఉందని మీరు నిర్లక్ష్యం చేస్తే వ్యాదులు ప్రభలుతాయని సిఐ హనుమంతు నాయక్ విద్యార్థినీలకు సూచి ంచారు. జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రానా అదేశాల మేరకు మంగలవారము కోవెలకుంట్ల పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల్లో విద్యార్థీనిలకు వ్యక్తి గత శుబ్రతపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ఇటీవల అనకాలపల్లెలో కలుషిత అహారము తిని బాలికలు మృతి చెందారని చెప్పారు. అది కేవలము అక్కడి బాలికలు నిర్లక్ష్యం వల్లనే జరిగిందన్నారు. ముఖ్యంగా మీరు మీ వ్యక్తిగడత శుబ్రతను పాటిస్తే మీకు అరోగ్యము మీ చేతిలో ఉందని చెప్పారు. అలాగే ఇటీవల బాలికలపై అత్యాచారలు, అగాయిత్యాలు జరుగు తున్నాయని మీరంతా తగు జాగ్రత వహించాలని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులను ఎవరిని నమ్మవద్దని చెప్పారు. అలాగే ఇక ్కడి సిబ్బందిఒ అనుమతి లేకుండా ఎవరు బయటకు వెళ్లరావద్దని చెప్పారు. అలాగే మీకు ఏదైన అనుమాన వ్యక్తులు తారాస్థ పడితే నమ్మవద్దని చెప్పారు. కావున బాలికలు తగు జాగ్రత్తలో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో యస్ఐ మల్లికార్జునరెడ్డి పాఠశాల సిబ్బందిఒ పాల్గొన్నారు.

## గౌరు దంపతులను కలిసిన ఎస్ఐ



**గడివేముల, ఆగస్టు20, ప్రభాతవార్త;**
గడివేముల పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాగార్జునరెడ్డి మంగళవారం గౌరు దంపతులను కలిశారు. కర్నూలు మాధవినగర్‌లోని స్వగృహంలో ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, వెంకటరెడ్డినిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం స్థానిక పరిస్థితులపై చర్చించారు.

## ప్రతిఒక్కరు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని,ఆగస్టు 20,ప్రభాతవార్త**
మహిళా అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ హాల్ నందు వెలుగు కార్యాలయ సిబ్బందితో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళలకు అండగా ఉంటూ ఆర్థిక అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. పొదుపు మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రూపు రుణాలు ద్వారా ఉన్నతి,స్త్రీ నిధి రుణాల ద్వారా చిరు వ్యాపారులకు,పాడిపశువులకు వెచ్చించి నెలసరి కంతులు సక్రమంగా చెల్లించి ఆర్థిక అభివృద్ధి వైపు మహిళలు నడుచుకోవాలన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రతి మహిళ లక్షాధికారులు కావాలన్నదే తన లక్ష్యమని అన్నారు. వెలుగు పిడి సలీంభాష, ఏపిఎం జనార్థన్, సిసిలు రవి,తిక్కన్న, నల్లన్న, రామన్న, నాగలక్ష్మి, సౌజన్య, నరసిం హులు, అకౌంటెంట్ రాఘవేంద్ర,శ్రీనిధి ఏజిఎం సాగర్, మేనేజర్ సాధిక్,మహాయోగి లక్ష్మమ్మ మండల సమాఖ్య సభ్యులు,విఓఏలు తదితరులున్నారు.



# భయబ్రాంతులకు గురి అయిన సిబ్బంది?

**: మంత్రి పిఎ వీరంగానికి అడ్డాగా మారిన కమీషనరు చాంబరు?**

**నంద్యాల, అగస్టు 20,ప్రభాతవార్తప్రతినిధి**
మంత్రి యన్‌యండి ఫరూక్ పిఎ మున్సిపల్ కార్యాలయంలో వీరంగము సృష్టించారు. పూర్తి వివరాలోకి వెళ్లితే నంద్యాల మున్సిపాల్టిలో మంగళవారము ఒక్క సారిగా కార్యాలయంలోకి మంత్రి పిఎ అనీల్ 5మంది అనుచరులతో(టిడిపినాయకులు) మంత్రిగారా తాలూకు స్కార్పియో వాహనములో వచ్చి ప్రభుత్వ అదికారిపై వీరంగము సృష్టించారు.. మున్సిపాల్టిలో విదులు నిర్వహిస్తున్న అర్ఐ గులాం వుశేనిపై బండబూతులతో విరుచుకుపడ్డారు సాక్షాత్తు మున్సిపల్ కమీషనరు ఎదుటనే అర్ఐ గూలం వుశేని మరియు అర్ఓ కృష్ణపై దుర్భాషలాడుతూ దాడికి యత్నించానట్లు తెలుస్తోంది.దీనితో ఒక్క సారిగా భయబ్రాతులకు గురైన కమీషనరు మరియు మున్సిపల్ ఈఈ డిఈఈలు సిబ్బంది ఉలికి పడ్డారు.అయితే మీడియాను ఎవరికని లోనకు రాకుండా జా గ్రత్త పడ్డారు.మంత్రి పిఎ అరుపులతో మున్సిపల్ కమీషనరు కార్యాలయం దద్దరిల్లింది. ఓ స్థలం వివాదములో మంత్రి ఫరూక్ మరియు అర్ఐ గులాం వుశేనిలమధ్య వివాదము చలికి చిలికి గాలి వానగా మారి కమీషన్ కార్యాలయం అడ్డాగా చేసుకుని బండబూతులతో వీరంగం సృష్టించారు.మున్సిపాల్టిలో విదులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై బండ బూతులు తిడుతూ దాడి చేయడమేమిటిని పలువురు అంటున్నారు. రాష్ట్ర మంత్రి ఫరూక్ మున్సిపల్ అర్ఐ గులాం వుశేనిల మద ఒయకుటుంబ కలహాలకు కమీషనరు చాంబరును అడ్డాగా మార్చి రచ్చ చేయడము ఇదేనే మంత్రి పదవి అంటే ఇదేనా మరి అనే బావన ప్రజల్లో కులుగుతుంది.



**కమీషనరు వివరణ :** అర్ఐపై మంత్రి పిఎ వీరంగంపైకమీషనరును వివకరణ కోరగా మంత్రి ఫరూక్అర్ఐ గులాంవుశేనికు మద్య అస్తి తగాదాలు మరియు వ్యక్తిగత కారణాలున్నట్లు తెలిపారు.

## వ్యాపారస్తునిపై అధికారపార్టీ నాయకుడి దాడి

**- ఇరువర్గాలపై కేసు నమోదు**

**కల్లుదేవకుంట(మంత్రాలయం), ఆగస్టు 20,ప్రభాతవార్త:**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఓ వ్యాపారస్తునిపై అధికారపార్టీ నాయకుడు బావిగడ్డ రాఘన్న దాడికి పాల్పడినట్లు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనేవ్యక్తి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద టిఫిన్‌సెంటర్(మొబైల్ క్యాంటీన్) నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.అయితే పంచాయతీ కార్యాలయం వద్దనున్న టిడిపి పార్టీ బ్యానర్‌ను మల్లారెడ్డి ధ్వంసం చేశాడనే అనుమానంతో అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు బావిగడ్డ రాఘన్న ఆదివారం ఉదయం మల్లారెడ్డిపై చెప్పుతో విచక్షణా రహితంగా దాడిచేశాడు.ఈ దాడిలో మల్లారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి.మల్లారెడ్డి మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.అయితే ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దాడిచేసిన రాఘన్నపై కేసు నమోదు చేశారు.అనంతరం తనపై దాడిచేసినట్లు రాఘన్న కూడా ఫిర్యాదు చేయడంతో మల్లారెడ్డిపై కూడా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మద్యం సేవించి సెల్‌పోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే చర్యలు

**: ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి**



**ఆత్మకూరు,ఆగస్టు20,ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి సెల్‌పోన్ మాట్లాడుతూ వాహనాలను నడిపితే చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్, గౌడ్‌సెంటర్, సంగమేశ్వర సర్కిల్ పలు ప్రధాన రహదారులలో ద్విచక్ర వాహనాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనీఖీలు చేపట్టారు. లైసెన్సు, ఇను ్సరేన్సు, హెల్మెంట్ లేని వాహనాలను తనీఖీ చేయడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనదారులు తమకు సంబందించిన రికార్డులు ద్విచక్ర వావాహనంతో పాటు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించే విదంగాప్రతి రోజు ద్విచక్ర వాహనాల తనీఖీలు చేపడుతామని పోలీసులు వాహనదారులకు తెలిపారు.

## 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించండి

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**




**నంద్యాల,ఆగస్టు 20,ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి నిర్ధేశించిన లక్ష్యాలను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి క్షత్రస్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో 100 రోజుల ప్రణాళిక అమలు తీరుపై ఎం.పి.డి.వో లు, ఆర్‌బ్ల్యూఎస్,పంచాయితీరాజ్, హౌసింగ్ ఇంజనీర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉంటే అన్ని కేటగిరీల సిబ్బంది 20 వేల మంది పనిచేస్తున్నామనిఎవరికి లేని అవకాశం మనకు వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాగ్రత్తగా అంకిత బావంతో విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయని వాటిని సమర్థవంతంగా వాటిని సమర్థవంతంగా వినియోగించుకొని జిల్లా అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. మండలంలో జరిగే ప్రతి యాక్టివిటి ఎం.పి.డి.ఓ.ల ద్వారానే జరగాలనిప్రజల అవసరాలను గుర్తించి వందరోజుల ప్రణాళికలో చేపట్టిన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించాలని తెలిపారు. అయిదు సంవత్సరాలలో ఏ విధమైన అభివృద్ధి జరగాలి స్వాతంత్రం సిద్దించి వంద సంవత్సరాల తరువాత 2047 నాటికి ఏ విధంగా ఉండాలన్న వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి డాక్యుమెంట్ తయారు చేస్తుందన్నారు.ఇళ్ళ నిర్మాణంలో భాగంగా ప్రతి రోజు కనీసం రెండు చొప్పున పూర్తి చేస్తూ పురోగతి సాధించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. విజయవాడ ప్రధాన కార్యాలయం నుండి ఇళ్ళ నిర్మానాల ప్రగతిలో రెడ్‌మార్కు చూపిస్తుంటారని గ్రీన్ మార్కు వచ్చేలా పని చేయాలని ఆమె తెలిపారు. పి.ఎం.జన్మన్ కింద 488 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి ఇంటికి రూ.2.39 లక్షల యూనిట్ కాస్ట్ ఉంటుందని, ఇళ్ళ నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం సమీక్షిస్తామన్నారు. బేతంచెర్లలో బీసి వెల్ఫేర్ హాస్టళ్ళలో 65 మంది పిల్లలు బయట టాయిలెట్‌కు వెళుతున్నారని త్వరిత గతిన టాయిలెట్స్‌ను పూర్లిత చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు అంగన్వాడీలు, హాస్టళ్ళను తనిఖీ చేసి పిల్లలతో పాటు ఒక రోజు భోజనం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఏ.పి.వో. ఉదయం ఆరు గంటలకు ఫీల్డులో ఉంటూ పని కావాలని అడిగిన వారందరికి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్యాపిలి, బేతంచెర్ల, బండి ఆత్మకూరు మండలాలు పనితీరు 60 శాతం ఉందని ఇంకా మెరుగు పర్చాలన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలో 23 జిల్లాలు బాగా పనిచేస్తున్నాయని కింది నుండి 3 స్థానంలో యావరేజ్ రేట్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి మంజులవాణి, డ్వామా పీడి రామచంద్రారెడ్డి, హౌసింగ్ పీడి వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల జీవితాలతో చెలగాటం ఆడవద్దు



**కర్నూలు విద్య, ఆగష్టు 20, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుషిత ఆహారంతో పిల్లల జీవితాలతో చెలగాటం ఆడవద్దని ఆహారభద్రత అధికారులు తనిఖీలు నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. మంగళవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కోటపురట్లలో కలుషిత ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతిచెంది 35 మంది పిల్లలు అస్వస్థతకు గురికావడం బాధకరం అన్నారు. కలుషిత ఆహారం పెట్టె వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ జిల్లా ఖాజీపేటలోని జడ్పీ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 30 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని అనకాపల్లి జిల్లా కోటపురట్లలో కలుషిత ఆహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందగా 35 మంది అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్లో స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడం వల్ల ఆహారం కలుషితమై వాటిని తిన్న పిల్లలు మృతిచెందడం, అస్వస్థతకు గురికావడం వంటి సంఘటనలు రాష్ట్రంలో అనేక చోట్ల జరుగుతున్నాయని ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గోపాల్, శివ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సాదాపురం యూనియన్ బ్యాంక్ రుణమేలా



**ఆదోని,ఆగస్టు 20,ప్రభాతవార్త**
సాదాపురం యూనియన్ బ్యాంక్ రుణమేలా బ్యాంక్ ఆవరణలో శివనాగరాజు సాదాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆద్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రీజినల్ చీఫ్ మేనేజర్ పి నరసింహరావు,రిటైల్ లోన్ హెడ్ శ్రీనాథ్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. సున్నా ప్రాసెసింగ్ ఫీజుతో రుణాలు,8.30శాతం వడ్డీతో వాహన లోన్లు,8.70శాతం వడ్డీతో ఇంటి రుణాలు,వ్యాపారంపై 9.15శాతం వడ్డీతో రుణాలు మహిళలు,నిరుద్యోగులను,వ్యాపారులను,విద్యార్థులను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే యూనియన్ బ్యాంక్ లక్ష్యమన్నారు. కావున తమ బ్యాంక్ అందించే సేవలను ప్రతిఒక్కరు గుర్తించి బా ్యంక్ నందు వివిధ రకాల రుణాలు పొందాలన్నారు. ఈ కార్యాక్రమంలో బ్యాంక్ సిబ్బంది యోగేశ్వర్‌రెడ్డి, బాలస్వామి,ఉచ్చురప్ప,మేరీ,వ్యాపారులు పాల్గొన్నారు.

## ఉదయం వరినాట్లు వేసేందుకు వెళ్లి


**- మధ్యహ్నం తరువాత ఒక్కసారిగా పెరిగిన నీటి ఉదృతి**
**- ఎత్తు ప్రదేశంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నిలిచిన రైతులు**
**- అధికారుల చొరవతో క్షేమంగా బయటపడ్డ రైతులు**

**గోనెగండ్ల ఆగస్టు 20 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గంజహళ్ళి గ్రామం దగ్గర హం ద్రీనదిలో మంగళవారం గ్రామానికి చెందిన 25 మంది రైతులు వేరు వేరుగా ఉదయం హంద్రీనది సమీపంలో తమ పంట పొలాలకు వెళ్లారు. వారితో పాటు 16 ఎద్దులు,28 గొర్రెలను తమతో పాటు తీసుకువెళ్లారు. కొందరు వరినాట్లు వేసేందుకు వెళ్లాగా మరి కొందరు పొలం పనుల నిమిత్_ం వెళ్లారు.అయితే ఉదయం పనులు చేయడం మొదలు పెట్టారు.11 గంటల సమయంలో ఒక్కసారిగా హంద్రీలో నీటి ఉధృతి పెరిగింది.దీన్ని గమనించిన రైతులు పరుగు పరుగున ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కొందరు చెట్లుపైకి మరి కొందరు ఎత్తుగా ఉన్న గట్లపైకి ఎక్కారు.గంటగంటకు నీటి ఉధృతి పెరుగుతుంది.బిక్కుబిక్కుమంటు ఆహాకారాలు చేశారు.కొందరి దగ్గర సెల్ ఫోన్‌లు ఉండటంతో వారు గ్రామస్థు లకు సమాచారం అందజేశారు. గ్రామస్థులు గ్రామ సర్పంచ్ రాముడు, సమాచారం ను మండల అధికారులకు అందజేశారు.దీంతో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,ఆవోఆర్డి నాగేష్, సుబ్బారెడ్డి, పోలీసులు ఇతర అదికారులు హుటాహుటిన సంఘటన స్థలంకు చేరుకున్నారు. అక్కడ పరస్థితిని సమీక్షించారు. హంద్రీలో చిక్కుకున్న వారితో ఫోన్‌లో మాట్లాడారు.వారి కి ధైర్యం చెప్పారు.గాజులదిన్నె ప్రాజెక్టులోని నీటి తెప్పలను తీసుకువచ్చి గ్రామస్థులు తెప్పలో రైతులు చిక్కుకున్న ప్రదేశంకు వెళ్లారు.అక్కడి వారిని క్షేమంగా గట్టుకు చేర్చారు.చిన్న దరగయ్య,పెద్ద దరగయ్య,బీమన్న, దొరస్వామి, రామలింగమ్మ,సరస్వతి, జయమ్మ, మంగవ ,రాకేష్,పులేం ద్ర,పార్వతితో పాటు మరి కొంతమంది రైతులు 16 ఎద్దులు,28 గొర్రెలను సురిక్షంతగా గట్టుకు చేర్చారు.దీంతో గ్రామస్థులు,అధికారులు ఊపిరిపిల్చుకున్నారు



## శాతనకోటలో ఇళ్లలోకి చేరిన వర్షం నీరు

**నందికొట్కూరుటౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
నందికొట్కూరు మండలంలో మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న వరుణుడు తెల్లవారుజామున కరుణించి రెండు గంటల పాటు ఎడతెరపిలేకుండా కురవడంతో ఎక్కడికక్కడ రహదారులపై వర్షపునీరు ప్రవహించింది. మండలంలోని శాతనకోట గ్రామంలో ప్రధాన వీధికి ఇరువైపుల ఉండే డ్రైనేజీని పూడ్చివేయడంతో వర్షం నీరు పలు ఇళ్లలోకి వెళ్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రోడ్డుకు ఇరువైపులా ఉండే డ్రైనేజీలను పూడ్చడం, ఇళ్ల కంటే రహదారి ఎత్తులో ఉండడంతో వర్షం నీరు వెళ్లేందుకు లేక ఇళ్లలోకి ప్రవహించడంతో ఇంట్లోని నిత్యావసర వస్తువులు పూర్తిగా నానిపోయాయి. ఒక్కసారిగా ఇళ్లలోకి వర్షం నీరు చేరడంతో అయా కుటుంబాల వారు చేసేదేమీలేక మంచాలపైనే కూర్చుండిపోయారు. తన గృహంలోకి వర్షపునీరు భారీగా చేరడం పట్ల శాతనకోట గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి సమస్యను మండలాభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.



# జీతాలు ఇవ్వండి మహా ప్రభో ...



**నంద్యాల, అగస్టు 20,ప్రభాతవార్తప్రతినిధి**
రోగుల కోసం నిత్యము శ్రమిస్తే జీతాలు ఇవ్వకుండా ఏమిటి అందుకే జీతాలు ఇవ్వండి మహాప్రభో అంటు డాక్టర్లు నంద్యాలో రోడ్డు ఎకి ్క దర్నా చేపట్టారు. మంగళవారము ఎపి వివిపి అసోషియేషన్ ప్రిసిడెంట్ శివశంఖరరెడ్డి నేతృ త్వంలో డాక్టర్లు దర్నా చేపట్టారు. ఈసందర్బ ముగా డాక్టర్ల తరుపున అద్యక్షులు శివశంఖరరెడ్డి మాట్లాడుతు యాలూరు కమ్యునీటి సెంటరు నందు డిడిఓగతంలో పని చేస్తున్న టువంటి మెడికల్ అఫీసరు నాట్ విలింగుతో పాటు ప్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌కింద పిహెచ్‌సి గోస్పాడు కు పోస్టు చేయమని రిక్వెస్టు చేయడము జరిగింది.దానికి అనుగుణంగా కర్నూలు డిసిహెచ్‌యస్ అ డిడిఓ ఫ్యామిలీ ఫిజిషన్ కాన్సెప్ట్ కింద గోస్పాడు పిహెచ్‌సి డిప్‌టేషన్ అర్డరు ఇవ్వడము జరిగిందన్నారు. ఫ్యామిలీ ఫిజిషన్ కాన్సెప్ట్ కింద ఇంతకు మునుపు పని చేస్తున్న డాక్టరిన్ని సిహెచ్‌సి యాలూరుకి వేయడము జరిగిందన్నారు. అ అర్డర్‌నే సిహెచ్‌సి కి సంబందించి డాక్టరు సి.శ్రీవాణి సిఎయస్ స్పెషలిస్టు డిడిఓ పవర్స్ ఇవ్వడము జరిగింద న్నారు. కానీ ఇంత వరకు ట్రెజరీలో ఈ అర్డర్స్ అమలుపరచలేదు. ప్రతి ఒక్క సిహెచ్‌యస్‌లో సిఎయస్ జనరల్ డాక్టరు డిడిఓగా ఉండాలని వారే అక్కడ పని చేసే ఎంప్లాయిస్‌కు జీతాలు డ్రా చేసి అదికారం ఉంది. అని చెప్తున్నారు.కమీషర్ ఇచ్చినటువంటి అర్డర్స్‌లో రెండవ పేరాను గుర్తించటము లేదు.ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి సిహెచ్‌సి యూనిట్లలో సిఎయస్ స్పెషలిస్టు డాక్టర్లు డ్రాయింగ్ అఫీసరు ద్వారానే చాలా చోట్ల జీతాలు డ్రా చేయడము జరుగుతుందన్నారు. దీనికి సంబందించి ప్రతి అదారాన్ని జతపరుస్తున్నామన్నారు. కావున దయ చేసి సిహెచ్‌సి యాలూరులో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడముతో డిలే జరుగుకుండా తక్షణమే దీనిఇక సంబందించిన టువంటి ఉత్_ర్వులు యస్‌టిఓ అందచేసి త్వరితగతిన జీతాల బిల్లులు ఈనెల 25 వ తేదిలోపలనే ప్రాసెస్ చేయాలని కోరారు.